నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
మంగళవారం
18-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ఆలస్యంగా రైళ్ల రాకపోకలు..!

అనకాపల్లి సమీపంలో అండర్ బ్రిడ్జి దెబ్బ తినడంతో వంగిన రైల్వే ట్రాక్
ఒకే ట్రాక్ మీదుగా ప్రస్తుత రాకపోకలు
అందుకే ఆలస్యమంటున్న దక్షిణ మధ్య రైల్వే

విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్ :

విశాఖ రాజమండ్రి మధ్య రైళ్ల రాకపోకలు ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖకు సమీపంలోని అనకాపల్లి లోని విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో రాకపోకలు ఆలస్యానికి కారణమైంది. విశాఖపట్నం నుంచి విజయవాడ, సికింద్రాబాద్ వెళ్లే రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. సోమవారం తెల్లవారు జామున విజయరామరాజు పేట రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి వేగంగా వెళ్తున్న భారీ వాహనం గడ్డర్‌ను బలంగా ఢీకొట్టడంతో ట్రాక్ దెబ్బతింది. మరో పక్క రైళ్ల వేగంగా వెళ్లడంతో మరింత కుంగింది. దీంతో అప్రమత్తమైన రైల్వే అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. దీంతో రైళ్ల రాకపోకలకు ఆలస్యం అవుతోంది. ఒకే ట్రాక్ మీదుగా రైళ్లను నడుపుతున్నారు. దీంతో మరింతగా రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. పరిస్థితిని గమనించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రైల్వే ట్రాక్‌ను సరిచేయడానికి మరమ్మతు బృందాలను రప్పించి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఒక ట్రాక్‌పై మాత్రమే రైళ్ల రాకపోకలకు అనుమతి ఇచ్చారు. మరొక ట్రాక్‌పై మరమ్మతులు కొనసాగుతున్నాయి. ఈ సంఘటన వల్ల రైల్వే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రైళ్లు ఆలస్యంగా నడవడం వల్ల ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో కొన్ని రైళ్లు దారి మళ్లించబడినట్లు సమాచారం.

..మిగతా 2లో

ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

మొదటి రోజు 119 మంది గైర్హాజరు

విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్ :

విశాఖ జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయమే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. జిల్లా నుండి 29,927 మంది విద్యార్థిని విద్యార్థులకు 119 మంది గైర్హాజరైనట్టు విద్యా శాఖ అధికారులు ప్రకటించారు. ఉదయం 09.30 గం. నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగనున్నాయి. 26,523 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు మరియు 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 15,094 మంది బాలురు మరియు 13,429 మంది బాలికలు. పరీక్షలకు హాజరవుతున్న 265 వికలాంగు విద్యార్థులు సౌలభ్యం కోసం గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్షలు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 134 సాధారణ కేంద్రాలు గుర్తించారు. వీటిలో 48 ఎ కేటగిరీ కేంద్రాలు, 71 బి కేటగిరీ కేంద్రాలు, 09 సి కేటగిరీ కేంద్రాలున్నాయి. సమస్యాత్మక కేంద్రాలుగా 6 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 134 పరీక్షా కేంద్రాలకు 134 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 134 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు 1472 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఎ పి ఓ ఎస్ ఎస్ టెన్త్ పరీక్షా కేంద్రాలకు 15 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది డిపార్ట్మెంటల్ అధికారులు మరియు 40 మంది ఇన్విజిలేటర్లు.. విద్యార్థులు

..మిగతా 2లో

అనకాపల్లిలో త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

రైల్వే ట్రాక్ గడ్డర్ ను ఢీ కొట్టిన లారీ.
కదిలిపోయిన రైలు పట్టాలు.
గూడ్స్ డ్రైవర్ అప్రమత్తతో తొలగిన ముప్పు.

అనకాపల్లి, మార్చి 17, మేజర్ న్యూస్:

అనకాపల్లిలో క్వారీ లారీల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. సోమవారం తెల్లవారుజామున గూడ్స్ రైలు డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకుంటే వందలాది రైలు ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు ఏర్పడి ఉండేది. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పెద్ద పెద్ద బండల లోడ్ తో హెవీ వెహికల్ ఒకటి చోడవరం రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాల వంతెన రక్షణకు ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్ ను ఢీ కొంది. క్వారీ లారీ లో అతి పెద్ద బండరాళ్లు ఉన్నాయి. దీంతో ఈ తాకిడికి వంతెన పైనున్న రైలు పట్టాలు జరిగిపోయాయి. అదే సమయంలో అతి నెమ్మదిగా వెడుతున్న గూడ్స్ డ్రైవర్ పట్టాలు అస్తవ్యస్తంగా ఉన్న విషయం గ్రహించి ట్రైన్‌ను నిలిపి వేసాడు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన సంఘటన

..మిగతా 2లో

పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించి సజావుగా, పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ఆర్ సి ఎం. సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కేంద్రంలో పది పరీక్షల నిర్వహణ ను నిశితంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద గాలి, వెలుతురు, తాగునీరు వంటి మాలిక

..మిగతా 2లో

మాస్ కాపీయింగ్ జరగకుండా చూడండి

పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయండి
117 మంది గైరు హాజరు - ఓపెన్ స్కూల్ పరీక్షకు 9 మంది గైరు హాజరు
జిల్లా కలక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, మార్చి 17, మేజర్ న్యూస్ :

పదవ తరగతి పరీక్షలలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాల్సిన భాధ్యత ఇన్విజిలేటర్లదేనని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకు0టామని హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాటశాల, తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాటశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్ మాస్ కాపీయింగ్ కు ఆశ్కారం లేకుండా చూడాలని, పరీక్ష అభ్యర్థులను ప్రవేశ ద్వారం వద్ద ముందుగానే పరిశీలించి వారి వద్ద ఎలెక్ట్రానిక్ డివైజెస్, స్లిప్పులు లేవని నిర్ధారణ చేసుకుని మాత్రమే లోపలకి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద త్రాగు నీరు, ప్రాధమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని,

..మిగతా 2లో

విశాఖలో సందడి చేసిన
'కోర్ట్" చిత్ర యూనిట్..

విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్ :

విశాఖలో కోర్ట్ చిత్ర యూనిట్ సందడి చేశారు. ఈ సందర్భంగా మంగపతిగా మెయిన్ రోల్ చేసిన శివాజీ, లాయర్ పాత్రలో నటించిన ప్రియదర్శి పులికొండ, హీరో హీరోయిన్లు హర్ష రోషన్, శ్రీదేవి, విషిక

..మిగతా 2లో

పదో తరగతి పరీక్షా కేంద్రన్ని పరిశీలించిన
జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,మార్చి,17, మేజర్ న్యూస్:

పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆయన స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

జిల్లాలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద
పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు.

శ్రీకాకుళం, మార్చి 17, మేజర్ న్యూస్

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సంబంధింత పోలీసు స్టేషన్ పోలీసులు జిల్లా ఎస్పీ అదేశాల మేరకు పటిష్ట బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు.డిఎస్పీలు, సీఐలు వారి వారి పరిధిలో గల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్షలు వ్రాసే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులను క్యూ లైన్లో క్రమ పద్ధతిలో అనుమతిస్తు సెల్ఫోన్లు,స్మార్ట్ చేతి గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్, ఇంటర్నెట్,ప్రింటింగ్ సెంటర్లు మూసివేయడం చర్యలు చేపట్టారు.పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి పరీక్ష కేంద్రంలో విధుల్లో ఉన్న సిబ్బంది సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

లోకో పైలట్‌కు అభినందనల వెల్లువ.

లోకో పైలెట్ సీతానగరం వాసి సుంకర వరహాల బాబు.

అనకాపల్లి, మార్చి 17, మేజర్ న్యూస్:

అనకాపల్లిలో సోమవారం తెల్లవారుజామున లోకో పైలట్ సుంకర వరహాల బాబు అప్రమత్తం కారణంగా భారీ ప్రమాదం తప్పింది. రైలు పట్టాలు తప్పిన విషయం గ్రహించి రైల్వే ఉన్నతాధికారులకు విషయం తెలిపారు. ఈ లోకో పైలట్ అనకాపల్లి మండలం సీతానగరం గ్రామానికి చెందినవాడు కావడంతో ప్రశంసలు కురుస్తున్నాయి. వరహాల బాబు గతంలో కూడా ఇదే విధంగా డ్యూటీ చేస్తూ రైలు పట్టాలు తప్పిన విషయాన్ని గుర్తించి రైల్వే ఉన్నతాధికారులకు విషయం తెలపడం భారీ ప్రమాదం జరుగకుండా నివారించిన సందర్భంలో ఉన్నతాధికారులు నుంచి అవార్డు కూడా పొందారు. విషయం తెలుసుకున్న సీతానగరం గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేసారు.

ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్.
వినియోగించుకోవాలి

ప్రజల సమస్యలకు గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలి
-జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్:

ప్రజల సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.)

..మిగతా 2లో

ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ నుంచి)

సౌకర్యవంతంగా కూర్చోవడానికి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు .అన్ని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ విధించారు. ప్రథమ చికిత్స సిబ్బంది, ఓ ఆర్ ఎస్ సాచెట్లు అందుబాటులో ఉంచారు. హాల్ టికెట్ ఆధారంగా ఆర్ టి సీ ఉచితం గా రవాణా సౌకర్యం కల్పించింది. ఎలక్ట్రానిక్ వస్తువులు అంటే మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్‌లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఓపెన్ టెంత్ విద్యార్థులు 8 మంది గైర్హాజరయ్యారని విశాఖ డీఈఓ ఎన్. ప్రేమ కుమార్ ప్రకటించారు.

విశాఖలో సందడి చేసిన
'కోర్ట్" చిత్ర యూనిట్..

(మొదటి పేజీ నుంచి)

నగరంలో హోటల్ దశపల్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ సీతమ్మ పేట, గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థిగా చదివిన రామ్ జగదీష్ రాసిన ఈ కథ తెలుగు చలనచిత్ర ప్రేక్షకులు ఎంతగానో ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాని సహా ప్రొడ్యూసర్ గా వ్యవహరించిన ఈ సినిమాను ఎంతో అద్భుతంగా తెరకెక్కిందన్నారు,చట్టంపై అవగాహన కల్పిస్తూ, నేటి యువత తప్పుడు దారిలో నడిచే ముందు వారు ఏం తప్పు చేస్తున్నారో వారికి అర్థమయ్యే విధంగా చిత్రం లోపల అంశాలు తెరకెక్కించడం జరిగిందన్నారు. ఈ చిత్రం సమాజానికి ఓ మంచి సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ చిత్రం నిజజీవితనికి దగ్గరగా ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. ప్రభుత్వం పొక్సో చట్టంపై అవగాహన కల్పిస్తున్నప్పటికి, చిత్రం ద్వారా ప్రజల్లో తీసుకెళ్లడం అనేది తమ చిత్రం ద్వారా జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విడుదలైన మూడు రోజుల్లోనే రికార్డ్ స్థాయిలో కలెక్షన్స్ రావడం చిత్ర విజయానికి నిదర్శనమన్నారు. సోమవారం విశాఖలో పలు థియేటర్లో ప్రేక్షకులని స్వయంగా కలవనున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రంలో సాయికుమార్ హర్షవర్ధన్,రోహిణి మొల్లేటి రాజశేఖర్, సురభి ప్రభావతి,విశాఖ కీర్తి ప్రముఖ పాత్రలు పోషించారని వెల్లడించారు. నాని సహా ప్రొడ్యూసర్ గా ముందుకు వచ్చి నడిపించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశం లో శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్ అధినేత విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా రైళ్ల రాకపోకలు..!

(మొదటి పేజీ నుంచి)

అండర్ బ్రిడ్జి కుంగిపోయిన సమయంలో ఓ గూడ్స్ రైలు నిలిచిపోయింది. మరమ్మతులు పూర్తయ్యేంత వరకు ఆ ట్రాక్‌పై రాకపోకలు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. అయితే, ఒక ట్రాక్‌పై మాత్రమే రైళ్లను నడిపే చర్యలు తీసుకోవడంతో కొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో విశాఖపట్నం నుంచి విజయవాడ, సికింద్రాబాద్ వైపు వెళ్లే రైళ్ల ప్రయాణ సమయాలు మరింత ఆలస్యం అవుతాయని అధికారులు అంటున్నారు. ఇప్పటికే ట్రాక్‌ను త్వరగా సరిచేసేందుకు ప్రత్యేక బృందాలను పంపించి, మరమ్మతు పనులను కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం...!

ఈ సంఘటన వల్ల రైలు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తమ రైళ్లు ఆలస్యంగా నడవడం, నిరవధికంగా ఎదురుచూడాల్సి రావడంతో చాలా మంది ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ ఘటనకు కారణమైన భారీ వాహనాన్ని గుర్తించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. వాహనం డ్రైవర్‌పై చర్యలు తీసుకునే విధంగా రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. వాహనంపై నియంత్రణ లేకుండా బ్రిడ్జి కింది నుంచి వెళ్లడం వల్లనే ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది.

అనకాపల్లిలో త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

(మొదటి పేజీ నుంచి)

స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. తెల్లవారుజామున జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నిత్యం ఈ అండర్ బ్రిడ్జి కింద నుంచి వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. క్వారీ లారీలు ఈ బ్రిడ్జి కిందుగా వెడుతూ ఇనుప గడ్డర్ ను ఢీ కొనడం ఇది మొదటిసారి కాదు. గతంలో అడపా దడపా జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కువగా ఇక్కడ ప్రమాదాలు జరుగుతుండడం విశేషం. గతంలో క్వారీ లారీలు ఈ గడ్డర్ ను ఢీ కొనడం ప్రమాదాలు జరగడం తెలిసిందే. అయినప్పటికీ మైనింగ్, పోలీసు, రవాణాశాఖ అధికారులు ఈ ఓవర్ లోడ్ వాహనాలను నియంత్రించలేకపోయారు. క్వారీ యజమానుల నుంచి నెలవారీ నజరానాలు అందుతున్న కారణంగా హెవీ వెయిట్ లారీలను అధికారులు నియంత్రించడం లేదనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. సంఘటన జరిగిన రైల్వే అండర్ బ్రిడ్జి ని పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి కూటమి నాయకుల ఆగడాలకు ఇంతకంటే నిదర్శనం ఏమిటంటూ విమర్శలు చేశారు. తెల్లవారుజాము సమయంలోనే గోదావరి, గరీబ్ రథ్, విశాఖ వంటి తదితర రైళు రాకపోకలు సాగించే సమయం. అదృష్టవశాత్తూ గూడ్స్ లోకో పైలట్ ముందుగానే గుర్తించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మాస్ కాపీయింగ్ జరగకుండా చూడండి

(మొదటి పేజీ నుంచి)

టాయిలెట్లు, లైటింగ్, ఫ్యాన్లు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సోమవారం 11,466 మంది రెగ్యులర్, 28 మంది ప్రైవేటు కలిపి 11,494 మంది హాజరు కావలసి ఉండగా 11,354 మంది రెగ్యులర్, 23 మంది ప్రైవేటు కలిపి 11,377 మంది హాజరు కాగా 112మంది రెగ్యులర్ ఐదుగురు ప్రైవేటు అభ్యర్థులు పరీక్షలకు గైరు హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. 71 పరీక్షా కేంద్రాలకు 71 మంది సిట్టింగ్ స్క్వేడ్ బృందాలను, ఎనిమిది మంది ఫ్లయింగ్ స్క్వేడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ విధానంలో పరీక్షకు 74 మంది హాజరు కావలసి ఉండగా 65 మంది హాజరయ్యారని, తొమ్మిదిమంది గైరు హాజరయ్యారని వివరించారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగలేదని, మాస్ కాపీయింగ్ జరగలేదని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎం.ఇ.ఓ సరస్వతి, ఆయా పాటశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ నుంచి)

సదుపాయాలను ఉన్నవి, లేనిది చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాస్ కాపీ చేయకుండా ఇన్విజలెటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత స్థాయి అధికంగా ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సిబ్బందితో పాటు ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద భద్రత పరంగా 144 సెక్షన్ అమలు, తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు నిర్దేశిత సమయంలోగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.మార్చి 17 నుంచి 31 లేదా ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు జరుగుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుంచి విద్యార్థులు ముందుగా బయలు దేరేటట్లు చూడాలని ఆయన అన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు ఉంటుందని తెలిపారు. జిల్లాలో 220 పాఠశాలలకు చెందిన 10,455 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 10,367 మంది విద్యార్థులు రెగ్యులర్ కాగా, 88 మంది ప్రైవేటుగా పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. జిల్లా లోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67 మంది శాఖాధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. ఓపెన్ పదవ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 09.30 గం.ల నుంచి 12.30 గం.ల వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 560 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. పార్వతీపురం లో 2 కేంద్రాలు, పాలకొండలో 6 కేంద్రాల్లో జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్.
వినియోగించుకోవాలి

(మొదటి పేజీ నుంచి)

కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.ఆర్.సి.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు శాఖలవారీగా పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్ వినియోగించుకోనేలా అవగాహన, ప్రచారం కల్పించాలని తెలిపారు. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని, ఈ రోజు వచ్చిన అర్జీలు వచ్చే వారం నాటికి పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రజల సమస్యలకు గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారంచూపాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం వలన ప్రజలకు సమయం, డబ్బు ఆదాఅవుతుందన్నారు. ప్రతి సమస్యకు జిల్లా కార్యాలయం నకు వచ్చుటకు ప్రజలు యిబ్బందులు పడతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత యివ్వాలని తెలిపారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, అది అర్జీదారు సంతృప్తిపడే విధంగా ఉండాలన్నారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. పరిష్కరించ గలగిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని అర్జీలగూర్చి అందుకు గల కారణాలు ధరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ వి ఆర్ ఎస్ లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేయడం రైతులు ఆరోగ్యం ఉండొచ్చు ఎంపీడీవో మేరీ రోజ్

గొలుగొండ మార్చి 16 మేజర్ న్యూస్

గొలుగొండమండలంలో రైతులకు పకృతి వ్యవసాయం చేయడం వల్ల పొందే లాభాలు గురించి రైతులకు వ్యవసాయ శాఖ అధికారిణి కే సుధారాణి రైతులకు ఆర్గాని క్ వ్యవసాయం చేయడం వల్ల కూరగాయలు పండు అధిక దిగుబడి వస్తాయని వాటివల్ల అధిక లాభం కూడా రైతులు పొందవచ్చని అందువల్ల ప్రజలుఆరోగ్యం కూడా బాగుంటుందని రైతులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రో జ్ వెలుగు ఏపిఎం కరుణానిధి వ్యవసాయ అధికారిని కే సుధారాణి గొలుగొండ ఎస్సై పి రామారావు రైతులుపాల్గొని ఉన్నారు

దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

కే కోటపాడు, మార్చి ,17 :(మేజర్ న్యూస్)

దొంగతనాలు జరగకుండా దేవాలయాలు, ఇండ్లు, రోడ్లపై సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అనకాపల్లి జిల్లా క్లూస్ టీం హెడ్ కానిస్టేబుల్ త్రినాథ్ తెలిపారు. డిఎస్పి శ్రావణి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కే కోటపాడు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరాపల్లి ఏ కోడూరు కే కోటపాడు పోలీస్ స్టేషన్లో పరిధిలోని డబ్ల్యూఎంకెఎస్ సభ్యులతో అవగాహన కార్యక్రమం జరిగింది. దొంగతనాలు జరిగినప్పుడు ఏమి చేయాలి ఏమి చేయకూడదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కే కోటపాడు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి పైడపు నాయుడు ఎస్ఐలు ఆర్ ధనుంజయ్ డి లక్ష్మీనారాయణ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అజెండా అమలుచేయాలి

ప్రత్యేక అధికారులు ప్రతి ఒక్కరు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలి
-జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్:

ప్రత్యేక అధికారులు స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుకు ఒక గ్రామం చొప్పున దత్తతీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టం విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి సమన్యయ కమిటీలు, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా అమలుపై నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ మండల స్థాయి సమన్యయ కమిటీలు పనితీరును వేగవంతం చేయాలని తెలిపారు. కమిటీ సమావేశాలపై ప్రతి వారం సమీక్ష చేయాలని, నివేదికను అందజేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అజెండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, గ్రామాలలో పరిశుభ్రతపై రానున్న మూడు వారాలలో ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పర్యవేక్షణ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా మార్చాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా అమలుకు కృషిచేయాలని తెలిపారు. అచ్చుతాపురం మండలం ఎం.జగన్నాధపురం గ్రామాన్ని జిల్లా కలెక్టరు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర అజెండా పై ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమం అమలుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేదం పూర్తిగా అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నిషేదం ఇంటి నుండే ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, నియోజకవర్గ, మండల, మునిసిపాలిటీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి.
మున్సిపల్ కమిషనర్ రామారావు.

పలాస,మార్చి 17,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఇంటిపన్ను వసూళ్లు మార్చి నెల ఆఖరు లోగా శతశాతం వసూళ్లు జరగాలని,వంద రోజుల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా,ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు సచివాలయం అధికారులను ఆదేశించారు.పలాస మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సచివాలయ,మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తిపన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని,ఉత్తరాంధ్ర జిల్లాలో పలాస మున్సిపాలిటీని నెంబర్ వన్ గా తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద రోజుల్లో మొత్తం పారిశుధ్య సమస్యలన్నీ గాడిలో పెట్టడానికి తగు ప్రణాళికతో ముందడుగు వేయాలని,ప్లాస్టిక్ నిషేదానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్వాక్రా సంఘాలు తయారు చేసే గుడ్డ సంచులను వినియోగించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ప్రభుత్వ గృహాలు నిర్మించేందుకు ప్రోత్సహించాలని,కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం గృహాల కోసం అదనంగా నిధులు కేటాయించిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఇప్పటి వరకు 68 దరఖాస్తులు మంజూరు కాబడినట్లు,235 స్థలము లేనట్టి దరఖాస్తులు ఆన్లైన్ లో రిజిస్టర్ కాబడినట్లు కమిషనర్ తెలిపారు. ఇల్లు నిర్మాణం చేసుకొనుటకు మార్చి 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునని కమీషనర్ రామారావు స్పష్టం చేశారు.

జీవీఎంసీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు

విశాఖపట్నం మార్చ్ 17, మేజర్ న్యూస్ బీ

జీవీఎంసీ పరిపాలన విధానము, ప్రాజెక్టులు, చాలా అద్భుతంగా ఉన్నాయని జీవీఎంసీని సందర్శించిన ట్రైనీ ఐ ఎ ఎస్ ల గ్రూప్ లీడర్ రక్షన్ పాంట్ మారక్ పేర్కొన్నారు. సోమవారం మధ్యప్రదేశ్, సిక్కిం, గుజరాత్, మేఘాలయ మొదలైన రాష్ట్రాల నుండి 126వ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ గ్రూప్ - 05 సివిల్ సర్వీసెస్ నుండి ఐఏఎస్ లోనికి పదోన్నతి పై వచ్చిన 19 మంది ట్రైనీ ఐఏఎస్ లకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ యంత్రాంగం చేపడుతున్న పరిపాలన, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై ఆయా శాఖ అధికారులు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ యంత్రాంగం పరిపాలన, విధివిధానాలు , అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పలు ప్రాజెక్టులపై ఆయా విభాగాధిపతులు శిక్షణ కొరకు వచ్చిన ఐఏఎస్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా జీవీఎంసీ చేపడుతున్న పలు ప్రాజెక్టులు, ప్రజలకు అందించే తాగునీరు, మురుగు నీటి శుద్ధి కర్మాగారం, పార్కులు, వ్యర్థాలు నుండి విద్యుత్తు, ఎరువు, బ్రిక్స్ తయారీ విధానం, బస్ బె, వీధి దీపాల నిర్వహణ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, ఫ్లోటింగ్ సోలార్ సిస్టం, ఇండోర్ - ఔట్డోర్ స్టేడియంలు, పారిశుద్ధ్యం నిర్వహణ ,క్లాప్ వాహనాల ద్వారా చెత్త సేకరణ, రాత్రి పారిశుధ్యం, మొక్కల నిర్వహణ, పార్కులు, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ, యు సి డి మొదలైనవి ఆయా శాఖ అధిపతులు క్లుప్తంగా వివరించారు. అనంతరం ట్రైనీ ఐఏఎస్ గ్రూప్ లీడర్ జీవీఎంసీ చేపడుతున్న పరిపాలన సంక్షేమం ప్రాజెక్టులు చాలా బాగున్నాయి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉన్నాయని ప్రశంసిస్తూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, డిపిఓ ఫణి రామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, రాజేంద్ర కృష్ణ, వ్యయ పరిశీలకులు సి. వాసుదేవరెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు ఏడుకొండలు, డిసిపి హరిదాసు, చార్టెడ్ అకౌంటెంట్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

కనకదుర్గ అమ్మవారి ఆలయ నాలుగవ వార్షికోత్సవం..

సారవకోట మార్చి 17 మేజర్ :

బుడితి గ్రామంలోని పుల్లేటి చెరువు వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి నాలుగో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి చిత్రపటాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున దుర్గామాతను దర్శించుకున్న భక్తులు, ఈ సందర్భంగా భారీ అన్నదానాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నిక్కు జోగారావు , నక్క తులసిదాస్, నిక్కు రాజశేఖర్, నిక్కు రామమేస్త్రి, తంగి చలపతి రావు, తంగి లక్ష్మీనారాయణ, వెలమళ ఆదినారాయణ, పేడాడ రవి, గొండు బాబురావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికిపోరాటమే శరణ్యం.

-లికలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నా కు తరలి రండి.

- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న పిలుపు.

కొత్తూరు మార్చి 17(మేజర్ న్యూస్)

గిరిజన సమస్యలు పరిష్కారానికి పోరాటమే శరణ్యమనిఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న , సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు అన్నారు. కొత్తూరు మండలం గొట్టిపల్లి, అడ్డంగి పంచాయితీ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిర్వహించనున్న ధర్నా కు పెద్ద ఎత్తున గిరిజనులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు నిచ్చారు.సోమవారం గొట్టిపల్లి గిరిజన ప్రాంతాల్లో నిర్వహించిన చైతన్య యాత్రలో వారు మాట్లాడుతూ పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న అంబేద్కర్ సూక్తి కి సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమేనని అన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిపిన సమగ్ర సర్వేలో అనేక సమస్యలు వెలుగులోనికి వచ్చాయని, ముఖ్యంగా త్రాగునీరు రహదారి సౌకర్యం, వైద్యం , విద్య అందని గ్రామాలు ఉన్నాయని, అన్నారు. అనేక గ్రామాల్లో పక్కాయిండ్లు కు నోచుకోని దౌర్భాగ్యులు ఎంతోమంది ఉన్నార ని అన్నారు.గిరిజన భూములకు రక్షణ కరువైందన్నారు. ముఖ్యంగా గిరిజనులసామాగ్రాభి వృద్ధికి అవసరమైన ఐటిడిఏ ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. గిరిజనులు భూములు గిరిజనేతరులు అన్యాక్రాంతం చేస్తున్నారని, ఎదురు తిరిగిన గిరిజనుల పై దాడి చేస్తూ తిరిగి గిరిజనుల పై కేసులు పెట్టి వేదిస్తున్నా పట్టించుకొనే వారు కృవయ్యారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సవర ధర్మరావు , శివ , దుర్గారావు, ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తదితలు పాల్గొన్నారు.

వైరల్ అవుతున్న 1967వ నాటి ఆమదాలవలస రైల్వే స్టేషన్ ఫోటో

ఆమదాలవలస, మార్చి 17, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో శ్రీకాకుళం రోడ్డు పేరుతో ఉన్న రైల్వే స్టేషన్ జిల్లాలోని అతిపెద్ద రైల్వే స్టేషన్ గా పేరు ఉంది. అలాంటి రైల్వే స్టేషన్ 1967వ సంవత్సరంలో ఎలా ఉండేదో తెలిపే పాత ఫోటో వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్ బుక్ అకౌంట్ లలో ప్రస్తుతం వైరల్ గా మారుతుంది. అప్పట్లో ఆమదాలవలస పట్టణాన్ని ఆముదం పట్టణంగా పిలిచేవారని, అశోకుడి కాలంలో హేరందపల్లి గా పిలుచుకునే వారిని ప్రస్తుతం ఈ ఫోటో ద్వారా పట్టణంలో చర్చనీయంగా మారుతుంది. అప్పటి కాలం ఫోటోను వివిధ వాట్సాప్ గ్రూపులో షేర్ చేస్తూ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. ప్రస్తుత ఆమదాలవలస పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్ దేశంలోనే 100 మోడల్ రైల్వే స్టేషన్ లో ఉన్న జాబితాలో ఉంది. అందుకే ఈ రైల్వే స్టేషన్ ను రకరకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ రైల్వే స్టేషన్ లో పాత కాలినడక వంతెనని తొలగించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా స్టీల్ తో బ్రిడ్జిని నిర్మించడం జరిగింది. జిల్లాలోనే ఎక్కువ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న రైల్వే స్టేషన్ లో ఆముదాలవలస రైల్వే స్టేషన్ ఒకటిగా ఉందని చెప్పుకోవచ్చును

ఇలా ఉన్నారేంట్రా బాబు

మార్చి 17, మేజర్ న్యూస్

పాకిస్థాన్లోని ఇస్లామాబాద్లో చైనీస్ కంపెనీ నిర్వహిస్తున్న కాల్ సెంటర్ను అక్కడి ప్రజలు లూటీ చేశారు. ఒక్కసారిగా వందల మంది ప్రజలు కాల్ సెంటర్లోకి చొరబడి కంప్యూటర్లు, ల్యాప్టాప్స్, జిరాక్స్ మెషీన్లు, ఫర్నీచర్, టీవీలను తీసుకుని పరుగులు తీశారు. దీనికి సంబంధించిన వీడియో వైరలవుతోంది. అయితే, ఇలా ఎందుకు చేశారనే విషయం తెలియాల్సి ఉంది. ఇలా ఉన్నారేంట్రా బాబు అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.

పదోన్నతులు కల్పించాలని రైల్వే కార్మికులు ధర్నా

ఆమదాలవలస, మార్చి 17, మేజర్ న్యూస్

ఎన్ఎఫ్ఐఆర్ జిఎస్ డాక్టర్ ఎం.రాఘవయ్య ఆదేశాలు మేరకు సోమవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు ఈస్ట్ కోస్ట్ శ్రామిక్ కాంగ్రెస్ ప్రకటించిన ధర్నాను నిర్వహించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆర్.సి.సాహూ, జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్ కుమార్ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం రోడ్డు బ్రాంచ్, నౌపడ బ్రాంచ్ ఇంచార్జ్ మెట్ట అనిల్ చంద్ర, బ్రాంచ్ సెక్రటేరియల్ ఎస్.దంతేశ్వరరావు, బి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం రోడ్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం రైల్వే కార్మికులు నిర్వహించారు. ఎన్ పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలని అన్నారు. కార్మికులకు సకాలంలో పదోన్నతులు కల్పించాలని కోరారు. వీటన్నిటిపై ధర్నా నిర్వహించి డివిజనల్ రైల్వే మేనేజర్, ఏడియన్ ద్వారా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నౌపడ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

గొల్లపేరంటాల అమ్మవారి ఆదాయం లెక్కింపు

చీపురుపల్లి మార్చి 17 మేజర్ న్యూస్

మండలం లోని మెట్టపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ గొల్లపేరంటాలు అమ్మవారి హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు. అమ్మవారి వార్షిక జాతర 13న ప్రారంభమై 16న ముగిసింది. గజపతినగరం గ్రూప్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి కె. శ్రీరామ్ సమక్షంలో హుండీలను లెక్కించగా రూ.2,78,702 వచ్చినట్టు దేవస్థానం ఈవో బి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు బూటు శ్రీను, వేంపడపు రామ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం

-చెక్కులు పంపిణీ చేసిన నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

శ్రీకాకుళం, మార్చి 17, మేజర్ న్యూస్:

శ్రీకాకుళంనియోజకవర్గంలోని గుడ్ల తారక రామారావు 4 లక్షలు, బనిశెట్టి సత్యరావు,1,18,481, పోరా అప్పారావు 46,666 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు సోమవారం పంపిణీ జరిగింది. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షరాలు గొండు స్వాతి శంకర్ పాల్గొని అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేదల అభ్యున్నతి వారికి సహాయం చేయడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని రియంబర్స్మెంట్ ద్వారా ఈ చెక్కుల పంపిణీ జరుగుతుందని ఆపదలో ఉన్నవారికి ఆదుకునే విధంగా చెక్కుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. పేదవారికి నాణ్యమైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని ప్రజలు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకటరమణమూర్తి టిఎన్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజాశంకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి.

శ్రీకాకుళం, మార్చి 17, మేజర్ న్యూస్.

జిల్లాలోని నేటి నుంచి జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె వి మహేశ్వర రెడ్డి పరీక్ష కేంద్రాలు వద్ద పరీక్ష సరళని పర్యవేక్షించారు. ఈ క్రమంలో శ్రీకాకుళం నగరంలోని గీతాంజలి హై స్కూల్ తోపాటుగా, పరీక్షలు జరుగుతున్న పలు పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరీక్షలు జరిగే తీరును అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వ్రాత పరీక్షలలో విద్యార్థులు కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేల పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు విధులు నిర్వర్తించాలన్నారు.పరీక్షలు పూర్తయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.విద్యార్థులు నిర్దేశించిన సమయం లోపు కేంద్రాల లోనికి క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు. సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతికి వీల్లేదని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించరాదుఅని సూచించారు.పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మాస్ కాపీయింగ్,మాల్ ప్రాక్టీస్ వంటి పాల్పడుకుండా పరీక్ష నిర్వాహకులు,అధికారులు సమన్వయంతో పటిష్టంగా విధులు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-184 అర్జీలు స్వీకరణ-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,మార్చి,17, మేజర్ న్యూస్:

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారుల నుండి 184 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, ఆర్డబ్ల్యుఎస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, భూగర్భ గనులు, ఇరిగేషన్, డ్వామా, ట్రెజరీ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల సిబ్బందికి మార్చి 18 నుండి 22వ తేదీ వరకు కంప్యూటర్ శిక్షణ

-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి

శ్రీకాకుళం,మార్చి,17, మేజర్ న్యూస్:

ప్రభుత్వ శాఖల నుండి ఇద్దరు లేదా ముగ్గురుకి మార్చి 18 నుండి 22 వరకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల నుండి ఉద్యోగుల జాబితాలను సిద్ధం చేసి సత్వరమే అందజేయాలన్నారు. కంప్యూటర్ శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎక్సెల్ షీట్స్, అడ్వాన్స్ టూల్స్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18, 19 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి, జిల్లా కేంద్రంలో ఉన్న ఆయా శాఖల సిబ్బందికి కలిపి 100 మంది ఉద్యోగులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కంప్యూటర్ శిక్షణ ఉంటుందని తెలిపారు. మార్చి 20వ తేదీన టెక్కలి డివిజన్ కేంద్రంలో 40 మందికి, మార్చి 21వ తేదీన పలాస డివిజన్ కేంద్రంలో 30 మందికి, మార్చి 22వ తేదీన శ్రీకాకుళం డివిజన్ కేంద్రంలో 30 మంది ఉద్యోగులకు శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సబ్ కలెక్టర్ గ్రీవెన్స్ కు 12 వినతులు

టెక్కలి మేజర్ న్యూస్ 17:

సబ్ కలెక్టరేట్లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి 12 వినతులు వచ్చినట్లు కార్యాలయ అధికారులు తెలిపారు. వినతులు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని టెక్కలి ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా దరఖాస్తు దారుల నుండి 12 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ శాఖ-04.గృహ నిర్మాణ శాఖ-03.విద్య శాఖ-01డ్వామా-01సర్వే అండ్ లాండ్ రికార్డులు -01కాలుష్య బోర్డు (ఇ.ఇ)-01పంచాయతీ రాజ-01 తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో డివిజన్ స్థాయీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

2047 స్వర్ణాంధ్రవిజన్ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు: ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం, మార్చి 17, మేజర్ న్యూస్

2047 స్వర్ణాంధ్రవిజన్ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన పరిజ్ఞానం రాష్ట్ర దిశ మార్చేస్తుందని శాసనసభలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. ప్రస్తుతం 3200 డాలర్లు తలసరి ఆదాయం ఉంటే 2047 నాటికి 2.4 బిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థ తయారు చేస్తున్నారని దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని అన్నారు. రాళ్లు రప్పులతో ఉన్న హైదరాబాద్ 20 20 విజన్ తో ఒక ఐటి హబ్ గా మారిందని ని అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రం లో ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త తయారవుతారని తెలిపారు హైదరాబాదులో ఐపిఎం ఐఏఎంలో చంద్రబాబు నాయుడు యొక్క విజన్ చెప్పడం గొప్ప విషయం అన్నారు.2047లో ప్రతి వ్యక్తి పారిశ్రామిక వేత్త తయారవుతారని రాష్ట్ర అభివృద్ధికి పది మూల సిద్ధాంతాలని ప్రవేశపెట్టనున్నారని సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన, పట్టణ గ్రామీణ సమతుల్య అభివృద్ధి, ప్రజా పాలన సమర్థవంతంగా అందించడం, పరిశ్రమలను ప్రోత్సహించి పెట్టుబడి ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం, వ్యవసాయ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, స్వర్ణాంధ్రగా మార్చడం, సంస్కృతినీ అభివృద్ధి చేయడం, తెలుగు భాషను అభివృద్ధి, చేయడం, పచ్చదనం - పరిశుభ్రత, నీటి పరిరక్షణ, గ్లోబల్ సాంకేతిక రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే ఈ విజన్ లక్ష్యమని, వృత్తి కేంద్రాలు ఏర్పాటు చేసి నైతిక వృత్తిని పెంపొందించడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు హయాంలో 2047 లో విజన్ పూర్తిస్థాయిలో అమలు జరిగితే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంటుందని ఇది పూర్తి స్థాయిలో జరుగుతుందని ఇది ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమని తెలిపారు

మహిళల రక్షణకు శక్తి యాప్ అవగాహన

టెక్కలి మేజర్ న్యూస్ 17:

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణకు శక్తి యాప్ అవగాహన సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు శక్తి యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని, అత్యవసర సమయంలో పోలీసుల సహకారం పొందవచ్చని సబ్-ఇన్స్పెక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ టి. గోవిందమ్మ అధ్యక్షత వహించారు. అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సియం సహాయ నిధి నుండి సహాయం అందజేత.

కొత్తూరు మార్చి 17(మేజర్ న్యూస్)

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయం చెక్కు ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బాదితునకు అందజేశారు. కొత్తూరు మండలం లోని ఇరపాడు గ్రామానికి చెందిన నిమ్మక హడ్డి కుమారుడు సింహాచలం గుండె జబ్బుతో కొంతకాలం నుండి బాధ పడుతున్నాడు.వైద్యం చేయించుకొనేందుకు తగిన ఆర్థిక స్తొమత లేకపోవడంతో ఎమ్మెల్యే గోవిందరావు వద్ద తన పరిస్థితి వివరించారు. వైద్యం చేయించు కొనడానికి తగిన ఆర్థిక స్తోమత లేదని చెప్పడంతో సియం రిలీఫ్ పండ్ కు దరకాస్తు చేయాలని సూచించారు. సింహచలం దరకాస్తు ను ఎమ్మెల్యే సిఫార్స్ చేయడం తో సియం కార్యాలయం నుండి మంజూరు చేసిన 1,36,326 రూపాయల చెక్కును బాదితునకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించు కొనే ఆర్థిక స్తోమత ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తున్నది ఎన్ది ఏ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పునరుద్గాటించారు.గత పాలకులు ఒక్క రోజైనా సియం సహాయ నిధికి ఒక దరకాస్తు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరక్టర్ పొత్తరకొండ మోహనరావు హంస సర్పంచ్ కొమరాపు వెంకటరావు బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

షిర్డీ సాయినాధుని ఐదవ వార్షికోత్సవం

కొత్తూరు మార్చి 17(మేజర్ న్యూస్)

కొత్తూరు మండలం గులివిందల పేట లో వెలసిన షిర్డీ సాయినాధుని ఐదవ వార్షికోత్సవం కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్యనారాయణ దంపతులు సాయినాధునికి పాలాభిషేకం మరియు అర్చన, ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా గ్రామంలో గల కాశీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం మామిడి మమత దంపతులు జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.

ఐతమ్ అధ్యాపకులకు శిక్షణ

టెక్కలి మేజర్ న్యూస్ 17:

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ' పైతాన్ ఫర్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై ఈనెల 17 నుండి 21 వరకు ఆన్ లైన్ ద్వారా జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీచెర్చ్ (ఎన్ఐటిటిటిఆర్) చండీఘర్కు చెందిన సివిల్ విభాగం సౌజన్యం చేయగా, ఎలక్ట్రోనిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అకాడమీ ఐఐటీ రూర్కీ, టెక్కలి ఐతమ్ సివిల్ విభాగాల సహకారంతో జరుగుతున్నాయన్నారు. ఈ తరగతుల్లో వివిధ యూనివర్శిటీ లు, ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 54 మంది అధ్యాపకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఈ ఎఫ్ డిపి కన్వీనర్గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొదలవలస సురేష్, కో-కన్వీనర్లుగా అసోసియేట్ ప్రొఫెసర్ జి.గౌరీశంకర్రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రసన్న కుమార్ లు వ్యవహరిస్తున్నట్టు డైరెక్టర్ పేర్కొన్నారు. ఐతమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సివిల్ హెచ్ఓడి డాక్టర్ పి.దినకర్లు పర్యవేక్షణ చేస్తునట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు - శిక్షణలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను నిర్వహకులు జారీ చేస్తారని ఈ తరగతులను ప్రతీ ఒక్కరూ విధిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కొత్త కొత్తూరు స్మశాన వాటికకు సిసి రోడ్డు

కొత్తూరు మార్చి 17(మేజర్ న్యూస్)

కొత్తూరు పంచాయతీ కొత్త కొత్తూరు గ్రామ స్మశాన వాటికకు వెళ్లేందుకు మంజూరైన సిసి రోడ్డు పనులకు మండల దేశం నేత మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు కొబ్బరి కాయ కొట్టి లాంచనం గా ప్రారంభించారు. స్మశాన వాటికకు రహదారి సౌకర్యం లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులకు చూసి వారి విజ్ఞప్తి మేరకు మండల పరిషత్ నిధులనుండి రోడ్డు మంజూరు చేశారు. రోడ్డు పనులను %జూ%భించడంతోగ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్ తాతబాబు, రేగేటి కన్నయ్య స్వామి,లోతుగెడ్డ కృష్ణ కోయిలాపు సంజీవరావు,పాలక రాసమ్మోహన్, చోడవరపు రాము, సవర వరాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పకడ్బంధీగా పదోతరగతి పరీక్షలు

-పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 17 :

పకడ్బంధీగా పదోతరగతి పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, పలు పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా కంటోన్మెంటులోని సెయింట్ ఆన్స్ బాలికోన్నత పాఠశాలను, మున్సిపల్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో తక్షణమే తగినంత లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఆదేశించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన మందులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విజయనగరం మండలంలోని జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా పాఠశాలల హెడ్‌మాస్టర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యంనాయుడు, విజయనగరం తాహసీల్దార్ కూర్మనాథరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ వినతులకు తెలుగులోనే సమాధానం ఇవ్వాలి

విజయనగరం బ్యూరో, మార్చి 17 , మేజర్ న్యూస్ :

ప్రజా వినతుల పరిష్కార వేదికలో వివిధ వర్గాలు ఇచ్చే వినతులను పరిష్కరించిన అనంతరం తెలుగులో వారికి అర్థమయ్యే రీతిలో సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. వచ్చిన ప్రతి వినతిని పరిష్కరించిన తర్వాత ఆయా వినతులు అందించిన వారితో మాట్లాడి వారు ఇచ్చిన వినతులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంతమేరకు పరిష్కరించడం సాధ్యమవుతుందో వివరించాలన్నారు. ఆ సమాధానంతో వారు సంతృప్తి చెందనట్లయితే ఆయా వినతులను మళ్లీ తెరచి పునఃపరిష్కరించే ప్రయత్నం చేయాలని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావినతుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎస్.శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్‌లు ప్రమీలాగాంధీ, మురళి, నూకరాజు తదితరులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతుల పరిష్కారంపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రతి జిల్లా అధికారి వారంలో ఒకరోజు తమ మండల, డివిజన్ స్థాయి అధికారులతో తమ శాఖకు సంబంధించిన వినతుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి కార్యాలయాల నుంచి వచ్చే వినతులపై విచారణకోసం మండలస్థాయి అధికారులు పిటిషనర్ల వద్దకు వెళ్లి మాట్లాడేలా చర్యలు చేపట్టాలన్నారు.భోగాపురం మండలంలో ఎయిర్ పోర్టు ఎప్రోచ్ రోడ్డు కోసం సేకరించిన భూమికి ఇరువైపులా నిర్మాణ సంస్థ ఫెన్సింగ్ వేయడంతో సమీప గ్రామాల్లో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు మార్గంలేక ఇబ్బందులు పడుతున్నట్టు ఎయిర్ పోర్టు నిర్వాసిత గ్రామాలైన గూడెపువలస, సవరవిల్లి, దల్లిపేట, బైరెడ్డిపాలెం, ఏ.రావివలస తదితర ఐదు గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు విన్నించారు. ఎప్రోచ్ రోడ్డుకోసం సేకరించిన భూమిలో సర్వీసు రోడ్డ నిర్మిస్తే తమకు ఇబ్బందులు తప్పుతాయని వారు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆర్.డి.ఓ. కీర్తితో ఆన్ లైన్ వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి యీ గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజల సమస్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.పదోతరగతి విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలిజిల్లాలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ఆయా మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో కల్పిస్తున్న వసతులపై ఆర్.డి.ఓ., తహశీల్దార్, ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు సులువుగా చేరుకునేందుకు వీలుగా అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.25,26 తేదీల్లో కలెక్టర్ల సదస్సుకు శాఖల వారీ నివేదికలు ఇవ్వాలిరాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈనెల 25, 26 తేదీల్లో కలెక్టర్‌ల సదస్సు జరుగుతుందని సమాచారం అందిందని, ఈ సమావేశానికి అవసరమైన నివేదికలను అన్ని ప్రభుత్వ శాఖలు అందించాలని చెప్పారు.గ్రీవెన్స్‌కు 213 వినతులుకలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావినతుల పరిష్కార వేదికకు 213 వినతులు అందాయి. అధికంగా రెవిన్యూ శాఖకు 148, మునిసిపల్ శాఖకు 20, డి.ఆర్.డి.ఏ.కు 11, జిల్లా పంచాయతీ శాఖకు 15, విద్యుత్ పంపిణీ సంస్థకు 5, గృహనిర్మాణ సంస్థ, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 4, వైద్య ఆరోగ్యశాఖ, పాఠశాల విద్యాశాఖకు 2 వంతున వినతులు అందాయి.

దళితుల ఉచిత విద్యుత్తును పునరుద్ధరించాలి

-తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సిపిఎం నాయకులు

పూసపాటిరేగ మార్చి 17, మేజర్ న్యూస్:

దళితులకు గృహ వినియోగాలకు అందజేస్తున్న ఉచిత విద్యుత్తును పునరుద్ధరించి ఆదుకోవాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద కొవ్వాడ పంచాయతీకి చెందిన దళితులతో కలిసి సిపిఎం నాయకుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గత ఐదేళ్ల కిందట వైకాపా ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించగా తాజాగా ఇప్పటి ప్రభుత్వం గత బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ గృహ వినియోగాల విద్యుత్ సరఫరాను నిలిపివేయడం అన్యాయం అంటూ సిపిఎం నాయకులు ధర్నా కార్యక్రమంలో పేర్కొన్నారు. గత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేయడం వలన ఒక్కో గృహ వినియోగదారుడికి రూ 5000 నుంచి 50,000 వరకు భారం పడుతోందని ఫలితంగా దళితులు కట్టకపోవడం వలన వారు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం తొలగించిన విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించి దళితులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా తాసిల్దార్ గోవిందరావుకి ఇచ్చిన వినత పత్రంలో పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి చిత్ర పటాలు పెట్టాలని వినతి

నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్:

ప్రభుత్వ కార్యాలయాలలో విధిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మంది ఫొటోలు పెట్టాలని అధికారులకు బిజెపి విన్నవించింది. ఈ సందర్భంగా నెల్లిమర్లలోని తహశీల్దార్ సుదర్శనరావు, ఎస్ఐ బి గణేష్, ఎంపీడీఓ, నగరపంచాయతీ కమిషనర్ బి అప్పలరాజుకి బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్ బూర్లె శ్రీధర్, మండల శాఖ అధ్యక్షులు మైపాడ ప్రసాద్ కలిసి రాష్ట్ర పతి, ప్రధాన మంత్రి చిత్రపటాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు వందల గోవింద, ఆల్తి నల్లి బాబు, సీనియర్ నాయకులు నడిపే న నారాయణ మూర్తి, సూర్యనారాయణ, నాగార్జున, రమేష్, కృష్ణారావు, కల్యాణపు బాలు, మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారి కల్పించాలని వినతి

నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్:

తమ గ్రామంలో శ్మశానానికి దారి కల్పించాలని తమ్మాపురం గ్రామస్తులు తహశీల్దార్ సుదర్శనరావుకు విన్నవించారు. శ్మశానానికి వెళ్లే దారిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని, దారి లేకుండా చేశారని తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అంత్యక్రియల కోసం భౌతిక కాయాలను శ్మశానానికి తీసుకెళ్లడానికి ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు. ఈ మేరకు సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసీల్దార్ శ్మశానానికి వెళ్ళే దారి కోసం ప్రభుత్వ స్థలాన్ని ఇప్పటికే మార్కింగ్ చేసి ఇచ్చామన్నారు. ఆ స్థలాన్ని బాగుచేసుకుని, దారి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

ఎంజెపిఎపి గురుకులాల దరఖాస్తుకు గడువు పెంపు

-గురుకులాల జిల్లా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు

నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్:

ఎంజెపిఎపి బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 25 వరకు గడువు పొడిగించినట్లు ఆ పాఠశాలల జిల్లా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు పాఠశాలలు, నెల్లిమర్ల కళాశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో మిగులు సీట్ల కోసం ఈ నెల 25వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆ తేదీలోగా విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెంచిన గడువు అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కన్వీనర్ పిలుపునిచ్చారు. అలాగే ఇంటర్మీడియట్ సెట్ పరీక్ష తేదీని మే 4వ తేదీకి మార్పు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు సంబంధిత పాఠశాలల కార్యాలయాలను పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

ఎంపిపి ప్రత్యేక నిధులు తో కాలువలు మరియు సి సి రోడ్డు నిర్మాణం

- పెంట సర్పంచ్ విశాలాక్షి

బొబ్బిలి, మార్చి 17: మేజర్ న్యూస్:

మండలంలోని పెంట గ్రామంలో కాలువలు మరియు సి సి రోడ్డు నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ మేరకు సర్పంచ్ బొమ్మి విశాలాక్షి మాట్లాడుతూ ఎంపిపి శంభంగి లక్ష్మి మూడు లక్షలు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం వల్ల ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈ మేరకు ఎంపిపి లక్ష్మి మరియు శంభంగి వేణుగోపాల్ నాయుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే పంచాయతీ నిధులు తో గ్రామంలో అవసరమైన మేరకు మరిన్ని పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ విశాలాక్షి తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టాలి

- నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్:

జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఉపాధిహామీ పథకంలో జరగుతున్న అవినీతి గురించి డిప్యూటీ సిఎం కొణెదల పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె మాట్లాడుతూ ఎపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి కూలీల సొమ్మును దోచుకుంటున్నారని చెప్పారు. వేతనాల్లో అక్రమాలు, నకిలీ హాజర్ల వంటి అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చూడాలని, సామాజిక ఆడిట్లు పారదర్శకంగా నిర్వహించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవి విజ్ఞప్తి చేశారు.

బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంభంగి ని అభినందిస్తున్న తెర్లా%శీ% మండల పార్టీ అధ్యక్షుడు సత్యం నాయుడు

బొబ్బిలి మార్చి 17: మేజర్ న్యూస్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల నూతనంగా నియమించిన తెర్లా%శీ% మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు సోమవారం బొబ్బిలి పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుని,ఆయన సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా శంభంగి నేను మాట్లాడుతూ తెర్లాం మండలం లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెంటు ను కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలవలస ఉమా, శర్మ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గదిని తగులబెట్టి దుండగులు

-రూ. మూడు లక్షల నష్టం

చీపురుపల్లి మార్చి 17 మేజర్ న్యూస్ :

గుర్తు తెలియని వ్యక్తులు పట్టణ శివారులో గల రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాల గదిని తగులబెట్టారు. దీంతో పాఠశాల భవనంలోని గదులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.మూడు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు విద్యాశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సంఘటనకు సంబంధించి సోమవారం అధికారులు అందజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి సమయంలో పట్టణ శివార్లలో గల ఇంటిగ్రేటెడ్ వసతి గృహానికి సమీపంలోని రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాల భవనంలో ప్రవేశించి, అక్కడ మద్యపానం సేవించి అనంతరం పాఠశాల గది తలుపులను బద్దలు కొట్టి గుర్తుతెలియని దుండగులు పాఠశాల భవనంలోని సామాగ్రికి, రికార్డులకు నిప్పనటించారు. ఈ ప్రమాదంలో పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులతో పాటు లైబ్రరీ పుస్తకాలు, బీరువాలు, ఫ్యాన్లు అగ్నికి ఆహుతయ్యాయి, అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కోసం నిల్వ చేసిన నిత్యవసర వస్తువులు, చక్కిలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ శాఖ నుండి డిఎస్పి రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ని కూడా రంగంలోకి దింపారు. ఈ మేరకు గరివిడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ల జాబితా ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం:

-పాల్గొన్న ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి మార్చి 17: మేజర్ న్యూస్:

బొబ్బిలి నియోజకవర్గ ఓటర్ల జాబితా సవరణ నమోదు ప్రక్రియ పై సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు గౌరవ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మరియు బొబ్బిలి రెవిన్యూ డివిజన్ అధికారి రామ్మోహనరావు అధ్యక్షతన, బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం అయినది. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు ప్రక్రియ, తొలగింపు ప్రక్రియ, మరియు బదిలీలు మార్పులు ప్రక్రియ నిరంతర ప్రక్రియగా జరుపబడునని తెలియజేయడమైనది. అదేవిధంగా ఓటర్ల జాబితాలో ఏమైనా సవరణలు మార్పులు చేర్పులు అవసరమైనచో సంబంధిత బూత్ స్థాయి అధికారులు కలిసి ఫారం 6, 7, 8 క్లెయిమ్స్ ద్వారా దరఖాస్తు చేసుకున్నచో వారి వారి అర్హతను బట్టి, విచారణ నిర్వహించి అర్హులైనచో తదుపరి చర్యలు చేపట్టి జాబితాలో మార్పులు చేర్పులు జరపబడును. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రమునకు బూత్ స్థాయి ఏజెంట్ లను నియామకం చేసుకోవాలని అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరడమైనది. అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అస్యూర్డ్ మినిమం ఫెసిలిటీస్ కల్పించబడినవని తెలియజేయడమైనది. నియోజకవర్గ స్థాయిలో ఇలాంటి సమావేశాలు అన్ని రాజకీయ పక్షాలు ప్రతినిధులతో ప్రతి నెల మొదటి వారంలో నిర్వహించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.,ఈ సమావేశమునకు బిజెపి పార్టీ నుండి మండల బిజెపి అధ్యక్షులు శ్రీ తాడ్డి ఈశ్వరరావు గారు, సిపిఎం నుండి శ్రీ ప్రభాకర్ గారు తెలుగుదేశం పార్టీ నుండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ గారు, వైసిపి పార్టీ నుండి పార్టీ మండల అధ్యక్షులు అయిన శ్రీ తమ్మిరెడ్డి దామోదరరావు గారు హాజరైనారు.ఈ సమావేశంలో బొబ్బిలి ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ శ్రీ బలివాడ గౌరీశంకర్రావు గారు హాజరైనారు.నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, %చీశీ%. 14, బొబ్బిలి నియోజకవర్గం %ఉ% ఫిబ్రవరి రెవెన్యూ డివిజనల్ అధికారి, బొబ్బిలి.

ఉపాధి నిధులు తో పట్టు పరిశ్రమ అభివృద్ధి.

- పరిశీస్తున్న ఎంపీడీఓ భాస్కరరావు ఇన్చార్జి ఏపీఓ నరేంద్ర.

మెరకముడిదాం మార్చి 17 మేజర్ న్యూస్.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా సామాజిక పనులతో పాటు, వ్యవసాయ ఆధారిత సంబంధిత పనులు గుర్తింపు, మరియు నిర్వహణపై సిబ్బందికి ఎంపీడీఓ భాస్కర రావు, ఇంచార్జ్ ఏపీఓ నరేంద్ర కుమార్ సూచనలు ఇవ్వడం జరిగినది. ఉపాధి నిధులతో వ్యవసాయ ఆధారిత పనులు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు అన్నారు. ఉపాధి హామీ పథకం ఇన్చార్జ్ అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ అధికారి అల్లెన. నరేంద్ర కుమార్ తో కలిసి సోమవారం ఉత్తరావల్లి గ్రామంలో ఉపాధి నిధులతో చేపడుతున్న పట్టు పరిశ్రమను ఎంపీడీఓ పరిశీలించారు. రైతు రాడ. సూర్యనారాయణ చేపడుతున్న పట్టు పరిశ్రమను, షెడ్డు నిర్మాణం, మల్బరీ తోట పెంపకం ను పరిశీలించి రైతు సూర్యనారాయణ కు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కరరావు మాట్లాడుతూ మండలంలో గల రైతులు ముందుకు వచ్చి ఫారం ఫండ్స్, తోటగట్లు, బౌండరీ ట్రించులు, ఇంకుడు గుంతలు, వ్యవసాయ నీటి సంరక్షణకు సంబంధించిన పనులు జాతీయ గ్రామీణ ఉపాధి నిధులను వెచ్చించి, పనులు చేపట్టాలని తద్వారా ప్రయోజనం పొందాలని కోరారు. ఈ విషయంపై సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమమును పెద్ద ఎత్తున నిర్వహించ వలసినదిగా సూచించారు. ఈ మెలకువలు అన్ని పాటించినచో వేతనం దారులకు గిట్టుబాటు వేతనం లభిస్తుందని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు రమణ అప్పలనాయుడు తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ సౌజన్య పాల్గొన్నారు.

మండలంలో పది పరీక్షలకు ఆరుగురు గైర్హాజరు.!

-మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రశేఖర్.!

మెరకముడిదాం మార్చి 17 మేజర్ న్యూస్.

మండలంలో సోమవారం మొదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మెరకముడిదాం మండలలో మొత్తం మీద 633 మంది విద్యార్థులు పరీక్షలురాయవలసి ఉండగా అందులో ఆరుగురు విద్యార్థులు గైర్హాజర య్యారని ఎంఈఓ ఎం. చంద్రశేఖర్ తెలిపారు. గర్భాం మోడల్ స్కూల్ నుంచి 199 విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 174 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారు. అలాగే మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 258 మంది విద్యార్థులకు ఇద్దరు ఆబ్సెంట్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. అయితే మండలంలో గల మూడు ఎగ్జామినేషన్ సెంటర్లలో ఒక్కో సెంటర్ నుండి యూనిఫారం ఇద్దరు చొప్పున విద్యార్థులు గైర్హాజరు కావడం మిరాకిల్ అని చెప్పవచ్చు.

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ: ఆర్డీవో జి వి సత్యవాణి

చీపురుపల్లి మార్చి 17 మేజర్ న్యూస్:

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటరు నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగనుందని ఆర్డీవో జి వి సత్యవాణి అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి, కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతీ నెల మొదటి వారములో అన్ని రాజకీయ పార్టీల సమీక్షా సమావేశం నెం.15 చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గమునకు గాను ఓటరు నమోదు అధికారి, రెవిన్యూ డివిజినల్ అధికారి ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటరు నమోదు ప్రక్రియ గూర్చి మార్పులు, చేర్పులు తదితర అంశాలపై చర్చించారు. ఓటరు నమోదు దరఖాస్తులు బి ఎల్ వో లే నేరుగా తీసుకొని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని గవిడి నాగరాజు కోరారు. ఈ సమావేశంలో వై యస్ ఆర్ సి పి ప్రతినిధి కె.దాలయ్య, టిడిపి ప్రతినిధి గవిడి నాగరాజు, జనసేన ప్రతినిధి కోట్ల కృష్ణ హాజరయ్యారు. సమావేశంలో ఇంచార్జ్ తహశీల్దారు కె.సూర్య కాంతం, రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయం పరిపాలనాధికారి ఆర్.ఈశ్వరమ్మ, ఎన్నికల తహశీల్దారు ఎం.హర్ష వర్ధిని, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు విశేష ఆదరణ

లక్కవరపుకోట మార్చి 17, మేజర్ న్యూస్:

ఎల్ కోట మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దారు కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న ఉత్పత్తిని రైతులు అమ్మకం చేయడం జరిగింది వీరు అమ్మకానికి పెట్టిన ఉత్పత్తులకు విశేష స్పందన లభించింది ప్రతి సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మడం జరుగుతుంది. ఈ ఉత్పత్తులు లింగంపేట యూనిట్ చందులూరు యూనిట్ లోగల మార్లపల్లి చందలూరు లచ్చంపేట రేగ కిత్తన్నపేట సంతపేట గ్రామాల్లో గల రైతులు సాగు చేస్తున్నారు ఎటువంటి రసాయనాలు వాడకుండా వ్యవసాయము చేయగా వచ్చిన స్వచ్ఛమైన ఆకుకూరలు కాయగూరలు అమ్మడం జరుగుతుంది . కావున స్థానిక ప్రజలందరూ కూడా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులని ప్రోత్సహించవలసిందిగా సి ఆర్ పీ లక్ష్మి పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులు వినియోగించడం వలన నేటి సమాజంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది వాటి నుండి విముక్తి పొందడంతో పాటు వారి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవడం ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ వై కిషోర్ రంగారాయపురం ఎంపీటీసీ భర్త కలవలపిల్లల జగ్గన్నదొర అధికారులు, సి ఆర్ పి లక్ష్మి, ఐ సి ఆర్ పి గాయత్రి,రాధిక పాల్గొన్నారు.

ఆప్టామెట్రిస్ట్ లకు ఉపాధి అవకాశాలు

నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్:

ఆప్టామెట్రి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాల గురించి హైదరాబాద్‌లోని హై సైట్ ఐ హాస్పిటల్‌లో ఆప్టోమెట్రీ విభాగాధిపతిగా, పూర్వ విద్యార్థి ఎ.అరవింద్ రెడ్డి వివరించారు. సోమవారం ఆయన తన ప్రసంగంలో ఆప్టోమెట్రీ వృత్తి యొక్క ప్రాముఖ్యత, కెరీర్‌లో ఎలా రాణించగలరు తదితర అంశాల గురించి వివరించారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులకు డ్రెస్సింగ్ స్టైల్ యొక్క ప్రాముఖ్యత, కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్తును ఎలా నిర్ణయిస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆప్టామెట్రీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ డెయిరీ హౌస్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన

బొబ్బిలి మార్చి 17: మేజర్ న్యూస్:

అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాల్లో సోమవారం సమావేశమైన విశాఖ డెయిరీ హౌస్ కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశం లోలిటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జ్యోతుల నెహ్రూ, వెలగపూడి రామకృష్ణబాబు,గౌతు శిరీష,ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), , శ్రీ దాట్ల సుబ్బరాజు, అసెంబ్లీ సెక్రటరీ శ్రీ ప్రసన్న కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. విశాఖ డెయిరీ అభివృద్ధి కి తీసుకోవల్సిన జాగ్రత్తలు పై చర్చలు జరిపారు

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సమైక్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి డిపిఎం ఆనందరావు

లక్కవరపుకోట మార్చి 17 మేజర్ న్యూస్.

మండలములోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల సమైక్య సిబ్బంది సమన్వయముతో పనిచేసి ప్రకృతి వ్యసాయాన్ని అందరికి అలవడేలా చేయాలని విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ యం ఆనందరావు సూచించారు సోమవారం స్థానిక మండల సమైక్య కార్యాలయం నందు వి ఓ ఏ లకు ప్రకృతి సిబ్బందికి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం గ్రామస్థాయిలో ఉన్న స్వయం సహాయక సంఘాల (%ూ+%)ద్వారా జరుగుతుంది కనుక ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది అందరూ కూడా చురుగ్గా పాల్గొని మన ఎస్ ఎచ్ జి సభ్యులు అందరిని ప్రకృతి వ్యవసాయంలోకి మార్చడానికి దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా వ్యక్తిగత వివరాలు సేకరణ భూమి వివరాల సేకరణలో మీరు కీలక పాత్ర వహించాలని దిశ నిర్దేశం చేసారు . అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం పైన 9 సార్వత్రిక సూత్రాలపైన వి ఓ ఏ సభ్యులకు గ్రామస్థాయి వివో ఓ బి లకు ప్రెసిడెంట్ లకు కూడా పూర్తిస్థాయి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం ఉమ మహేశ్వర రావు గారు మాట్లాడుతూ ఎస్ ఎచ్ జి సభ్యులు అదేవిధంగా పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేయాలని వారి కుటుంబాలకు అవసరమైన ఉత్పత్తులను మార్కెట్ నుండి కొనడం కాకుండా వారే స్వయంగా వ్యవసాయం ద్వారా పొందాలని పెంచుకోని కాయగూరలు వారి సొంత వినియోగానికి వినియోగించుకోగా మిగిలిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని సభ్యులు అందరికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.మండల స్థాయిలో ఉన్నటువంటి అన్ని డిపార్ట్మెంట్లు కలుపుకొని సమన్వయంతో ప్రకృతి వ్యవసాయానికి ముందు తీసుకెళ్లాలని ఈ కార్యక్రమంలో తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారి కృష్ణ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, మండల సమైక్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఊపందుకున్న వర్క్ ఫ్రమ్ హెూమ్, పి 4 సర్వేలు

-ఉత్తరావల్లి నుంచి చరవాణిలో ఎంపీడీఓ పర్యవేక్షణ.

మెరకముడిదాం మార్చి 17 మేజర్ న్యూస్.

మండలంలో జరుగుతున్న వర్క్ ఫ్రం హెూం, ఫ్రీ ఫోర్ సర్వేలు ఉధృతంగా సాగుతున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు అన్నారు. మండలంలో జరుపుతున్న వర్క్ ఫ్రం హెూం, పి4 సర్వేలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు నిరంతర పర్యవేక్షణతో ఈ సర్వేలు ఊపందుకున్నాయి. సోమవారం మూడు గంటల నుండి ఉత్తరావల్లి గ్రామ సచివాలయం నుండి మండలంలో 29 పంచాయతీల లో సర్వే జరుగుతున్న తీరును ఎంపీడీఓ భాస్కర రావు చరవాణిలో పర్యవేక్షించారు.

ఇంటి పన్నులు మరియు కుళాయి బకాయిల పై సంబంధించిన సిబ్బంది తో సమీక్ష సమావేశం:

-పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, మార్చి 17: మేజర్ న్యూస్:

పురపాలక సంఘ కమిషనర్ వారి చాంబర్లో ఇంటి పన్నులు మరియు కొళాయి పన్నుల వసూళ్లలో వెనుకబడిన సచివాలయాల సెక్రటరీలు మరియు సచివాలయాల ఇన్చార్జిలతో కలెక్షన్ల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ పన్నుల వసూళ్లు ఉన్న సచివాలయాల సెక్రటరీలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఇంకనూ పన్నుల వసూళ్లకు తక్కువ సమయం ఉండడంతో వసూళ్ళు వేగవంతం చేసి ప్రతిరోజు ఉదయం 9.00 గంటలకు కార్యాలయానికి హాజరై ఇంటింటికి వెళ్లి బకాయి దారులను గుర్తించి శతశాతం పన్నులు వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు: ముగ్గురు గైర్హాజరు.!

-మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు

బొబ్బిలి మార్చి 17 మేజర్ న్యూస్.

బొబ్బిలి పట్టణ మరియు మండలంలో సోమవారం మొదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు 1806 మంది హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు తెలిపారు. ఈ పదవతరగతి పరీక్షలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీను, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పరిశీలించారు.

ప్రశాంతంగా ప్రారంభం అయిన పది పరీక్షలు

లక్కవరపుకోట మార్చి 17 (మేజర్. న్యూస్)

మండలములో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే పదవతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి ఎల్ కోట హై స్కూల్ మోడల్ స్కూల్ లో పరీక్షా కేంద్రాలు కేటాయించారు కళ్లేపల్లి గంగుబాది గోలజామ్ కొట్యాడ చైతన్య పబ్లిక్ స్కూల్ కస్తూరిబా స్కూల్ విద్యార్థులకు ఎల్ కోట మండల కేంద్రం లోని జడ్పీ హై స్కూల్ మోడల్ స్కూల్ ఈ రెండిటిని పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించారు మొదటి రోజూ సోమవారం తెలుగు పరీక్షని విద్యార్థులు ప్రశాంతంగా రాసారు

ప్రశాంతంగా పది పరీక్షలు

రామభద్రపురం, మార్చి 17 (మేజర్. న్యూస్

మండల కేంద్రంలో సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో 2 కేంద్రాలు ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ హైస్కూల్లో 270 మందికి 269 హాజరై ఒకరు గైర్హాజరైనట్టు మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. అలాగే గ్లోబల్ స్కూల్లో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 511 మంది విద్యార్థులుకు 507 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాన్ని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు పరిశీలించారు. అలాగే విజయనగరంకు చెందిన డైట్ బృందం పరీక్షలు జరుగుతున్న రెండు కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ వద్ద పరీక్షా కేంద్రాల వద్ద విధించారు. అలాగే తహసీల్దార్ఆకుల సులోచనారాణి, ఎంపీడీవో రత్నం కూడా ఈ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

రైతులకు సబ్సీడీపై పరికరాలు

రామభద్రపురం, మార్చి 17 మేజర్ న్యూస్:

ఐమండలంలో ఈ ఏడాది రైతులకు సుమారు రూ.6 లక్షల రాయితీతో విలువచేసే యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి వి.వెంకటయ్య తెలిపారు. ఈ మేరుక సోమవారం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావుకు వీటి వివరాలు అందించారు. వెయ్యి రూపాయల సబ్సీడీతో 19 బ్యాటరీ స్ప్రేయర్లు, డమ్ము సెట్లు, దుక్కి సెట్లు రాయితీపై రైతులకు అందజేయనున్నామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని తీసుకోవాలని సూచించారు. యంత్ర పరికరాలను రైతులు వి నియోగించుకోవాలని తెలిపారు. అలాగే రూ. 8వేల సబ్సీడీతో కూడిన 11 పవర్ స్ప్రేయర్లు, రూ.35 వేల సబ్సీడీతో పవర్ విడర్స్ కూడా మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ కొండలరావు, ఏఈవో సునీత పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించండి

చీపురుపల్లి మార్చి 17 మేజర్ న్యూస్:

అందరితో సమానంగా తమకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని మండలంలోని పుర్రేయవలస గ్రామానికి చెందిన పలువురు వేతనదారులు వైసీపీ నాయకుడు ఇప్పిలి అనంతం ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఐ సురేష్, ఏపీఓ ఆదిబాబు లను ప్రశ్నించారు. సీనియర్ మేట్ రమేష్ ను తొలగించడానికి గల కారణాలను తెలపాలన్నారు. పుర్రేయవలస గ్రామ పంచాయతీ కొత్తగా ఏర్పడడం, క్షేత్ర సహాయకుడి పోస్టు భర్తీ చెయ్యకపోవడం వంటి కారణాల రీత్యా ఇబ్బందులు వున్నాయని ఎంపిడిఓ, ఎపీఓ లు తెలిపారు. మండలంలో అన్ని పంచాయితీల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

రైతులకు సబ్సీడీపై పరికరాలు

రామభద్రపురం, మేజర్ న్యూస్

మండలంలో ఈ ఏడాది రైతులకు సుమారు రూ.6 లక్షల రాయితీతో విలువచేసే యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి వి.వెంకటయ్య తెలిపారు. ఈ మేరుక సోమవారం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావుకు వీటి వివరాలు అందించారు. వెయ్యి రూపాయల సబ్సీడీతో 19 బ్యాటరీ స్ప్రేయర్లు, డమ్ము సెట్లు, దుక్కి సెట్లు రాయితీపై రైతులకు అందజేయనున్నామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని తీసుకోవాలని సూచించారు. యంత్ర పరికరాలను రైతులు వి నియోగించుకోవాలని తెలిపారు. అలాగే రూ. 8వేల సబ్సీడీతో కూడిన 11 పవర్ స్ప్రేయర్లు, రూ.35 వేల సబ్సీడీతో పవర్ విడర్స్ కూడా మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ కొండలరావు, ఏఈవో సునీత పాల్గొన్నారు.

పన్ను చెల్లించకపోతే పద్మశ్రీ సినిమా హాల్ ని సీజ్ చేస్తాం

-మునిసిపల్ కమీషనర్ సి. హెచ్.వెంకటేశ్వర్లు

-సానిటరీ ధ్రువపత్రం లేకుండా నడిపిస్తున్న పద్మశ్రీ సినిమా హాల్

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

పన్ను చెల్లించకపోతే పద్మశ్రీ థియేటర్ ను సీజ్ చేయాలనీ పార్వతీపురం మునిసిపల్ కమీషనర్ సి హెచ్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కమీషనర్ తో పాటు మునిసిపల్ సిబ్బంది థియేటర్ వద్దకు వెళ్లి థియేటర్ యాజమాన్యం మేనేజర్ పృద్వి తో మాట్లాడి థియేటర్ యజమాని బడ్డుకొండ ఉమతో ఫోన్ లో మాట్లాడారు ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ పద్మశ్రీ థియేటర్ యాజమాన్యం గత రెండు సవత్సరాలు గా సుమారు 92000/-రూపాయలు పన్ను బకాయి ఉందన్నారు. అలాగే శానేటరీ సర్టిఫికెట్ అనుమతులు లేకుండా థియేటర్ ను నడిపించడం చట్టారేత్య నేరమ్మన్నారు. పన్ను వెంటనే చెల్లించక పోతే ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణం లో ఉన్న ప్రతి ఒక్క ఇల్లు, వ్యాపారం, వాణిజ్య, షాప్ లు మార్కెట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మునిసిపల్ సిబ్బంది కి సహకరించి పన్నులు చెల్లించి రసీదు పొందవలేనని తీయజేసారు. అలాగే గతం లో ఉండిపోయిన మొండి బకాయి లు చెల్లించని యెడల వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ వినయ్ కుమార్, ఆర్ ఓ రూబెష్ దిబ్బ, సచివాలయం అడ్మిన్ రాజేశ్వరి మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీడిపిక్కల పరిశ్రమ పార్వతీపురం మార్కెట్ యార్డులో పెట్టొద్దు

-పార్వతీపురం పట్టణాన్ని కాలుష్యం చేయొద్దు-పట్టణ పౌర సంక్షేమ సంఘం డిమాండ్-రాస్తారోఖోతో మహిళలు నిరసన

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

కాలుష్యాన్ని పెంచి ప్రజల ప్రాణాలకు ముప్పు చేకూర్చే జీడి పరిశ్రమను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. సోమవారం పార్వతీపురం రాయగడ రోడ్డు చివరనగల మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేయుచున్న జీడిపిక్క పరిశ్రమ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి పాకాల సన్యాసిరావు మాట్లాడుతూ పరిశ్రమలు నివాస ప్రాంతాలకు దూరంగా స్థాపించి, ఉపాధి అవకాశాలను చేకూర్చే బాధ్యత ప్రభుత్వం పై ఉందని, దానికి విరుద్ధంగా పార్వతీపురం ప్రభుత్వ అధికార యంత్రాంగం జీడిపిక్క పరిశ్రమను పట్టణ నడిబొడ్డున నిర్మించడం వలన దాని ద్వారా వచ్చే పొగ, తేమ, వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. పరిశ్రమలకు అభివృద్ధి వ్యతిరేకులం కామని, పట్టణ కేంద్రంలో పరిశ్రమ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ఒకటి, రెండు, మూడు, నాలుగు వార్డుల పిల్లలకు, వృద్ధులకు, గర్భిణీలకు ప్రాణాంతకరమైన వ్యాధులు సంభవించే పరిస్థితి ఉందని అన్నారు. శ్రీకాకుళంలో గల జీడి పరిశ్రమలు ఉన్న ప్రాంతాలను ఉదాహరణగా వివరించారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు దగ్గరగా పరిశ్రమ పెట్టాలని, జిల్లాలో పరిశ్రమలు అవసరమైనప్పటికీ అవి జనావాసముల మధ్యలో వద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే పరిశ్రమ ఏర్పాటు కొరకు నీటి బోర్లు తీయడం, గ్రావెల్స్, ఇసుక, కరెంటు పోల్లు నిర్మాణం చేపట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా పరిశ్రమ నిర్మించాలని, గిరిజనులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పరిశ్రమ పెట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వం మానుకోవాలనే హెచ్చరికతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం పున:రాలోచించాలని అన్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సిఐటియు నాయకులు ఎస్. ఉమామహేశ్వరరావు, బి.సూరిబాబు, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజశేఖర్ మరియు కార్మికులు, గృహినీలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

వినతుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

-వారంలోనే పరిష్కారం చూపాలి-పీజీఆర్ఎస్ కు 106 వినతులు-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

వినతుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 106 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారితో కలిసి స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారించాలన్నారు. ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారాన్ని అందించాలని తెలిపారు. ధరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ విజ్ఞప్తులపై నిర్లక్ష్యం పనికిరాదని తెలిపారు. మండల స్థాయిలో సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదే సమస్యపై అర్జీదారు పిజిఆర్ఎస్ కు రాకుండా ఉండేలా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులు గరుగుబిల్లి మండలం గిజబ గ్రామానికి చెందిన ఎం.గంగమ్మ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 155 లో ఇంటి స్థలం పట్టా ఇచ్చారని, ఇంతవరకు హౌసింగ్ బిల్ మంజూరు చేయలేదని, ఇల్లు నిర్మాణం చేయుటకు హౌసింగ్ బిల్ మంజూరు చేయవలసిందిగా కోరారు. గుమ్మలక్ష్మీపురం మండలం బబ్బిడి గ్రామానికి మినీ హాస్పిటల్ గతంలో మంజూరైందని, కానీ సరేనా స్థలం లేనందున మినీ హాస్పిటల్ నిర్మాణం జరగలేదని, గ్రామంలో గర్భిణీలు, బాలింతలు ఉన్నారని కావున గ్రామానికి మినీ హాస్పిటల్ కొరకు ప్రభుత్వ స్థలం సేకరించి నిర్మాణం చేపట్టాలని కె.చిరంజీవి వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం పనుకు వలస గ్రామానికి చెందిన ఎన్.పద్మ గ్రామపంచాయతీ, మండల తాహసీల్దార్ అనుమతితో ఇల్లు నిర్మించామని, ఇంటి కరెంటు నిమిత్తం పంచాయతీ కార్యదర్శి అనుమతితో డి. ఇ. ఇ పాలకొండ వారి కి కరెంట్ పోల్ వేయుటకు రూ:95,043 చెల్లించానని, మా స్థలంలో గతంలో నాలుగు స్తంభాలు వేసి , ఒక కరెంట్ పోల్ వేయడానికి మా గ్రామమైన కొత్త పనుకు వలస లో కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం చెప్పడం వల్ల కరెంట్ పోల్ వేయలేదని, ప్రస్తుతం మాకు కరెంటు సదుపాయం లేక ఆరు నెలలుగా ఇబ్బంది పడుతున్నామని, కరెంట్ సదుపాయం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. పార్వతీపురం మండలం చాకలి బెలగం -2 లో సుజాతనగర్ కాలువలో ఉన్న డ్రైనేజ్ మురుగు నీటిని నిలవ లేకుండా, డ్రైనేజ్ కాలువలలో ఉన్న మురికి నీటిని పెద్ద కాలువలోకి వెళ్ళుటకు చర్యలు తీసుకోవాలని ఎం.వెంకట నాయుడు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, ఇంచార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, ఓ.ప్రభాకరరావు, కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు,డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన రావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

పార్వతీపురం చర్చి వీధిలో గల డివీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరీక్షలు జరిగే తీరును అక్కడ సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఆయన వెంట పలువురు విద్యా శాఖాధికారులు తదితరులు ఉన్నారు.

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

-విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

-పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం14 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ అదాం, సిబ్బంది పాల్గొన్నారు

ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

-పబ్లిక్ పరీక్షా కేంద్రమును పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి -

గరుగుబిల్లి,రావివలస కేంద్రాల్లో, పదవతరగతి పబ్లిక్ పరీక్షలు -

త్రాగునీటి సౌకర్యంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలి

గరుగుబిల్లి,మార్చి17,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని గరుగుబిల్లి, రావివలస, పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో సోమవారం ప్రశాంతం గా పరీక్షల ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గరుగుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. అదేవిధంగా రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రమును మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి పరిశీలించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రంలో త్రాగునీటి సౌకర్యం తో పాటు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్సకి అవసరమైన మందులతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం గా ఉంచాలని ఎంపీడీవో పైడితల్లి తెలియజేశారు.

పది పరీక్షలకు 12 మంది విద్యార్థులు డుమ్మా ఎంఈఓ తలుపులు

రావికమతం మార్చి 17 మేజర్ న్యూస్:

మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం జరిగిన పదవ తరగతి పరీక్షలకు 12 మంది విద్యార్థులు డుమ్మా కొట్టారని ఎంఈఓ తలుపులు తెలిపారు. కొత్తకోట, దొండపూడి, రావికమతం హైస్కూల్లతో మరుపాక ఏపీ మోడల్ స్కూల్ ను 10 వ తరగతి పరీక్షా కేంద్రాలుగా ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. సోమవారం తెలుగు పరీక్షకు 815 మంది రెగ్యులర్ విద్యార్థులు, నలుగురు ప్రైవేట్ విద్యార్థులు కలిపి 819 మంది హాజరు కావాల్సివుందని ఆయన చెప్పారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 8 మంది ప్రైవేట్ విద్యార్థులు నలుగురు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు. నాలుగు కేంద్రాల్లో మొదటి రోజు ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిసేయనితలుపులు చెప్పారు.

ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కోకోతో అదిక లాభాలు

-సబ్సిడీపై కోకో మొక్కలు సరఫరా-ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యుష

మక్కువ, మార్చి 17, మేజర్ న్యూస్:-

ఆయిల్ పామ్ తోటల్లో అంత పంటగా కోకో పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవనం శాఖ అధికారి ప్రత్యూష తెలిపారు. సోమవారం నాడు మండలంలో శీబిల్లిపెద్దవలస గ్రామంలో ఆయిల్ పామ్ తోటల్లో అంతర్ పంటలగా వేసిన కోకో పంట అధిక దిగుబడులకు, రైతులు చేపట్టాల్సిన యాజమాన్యం పద్దతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఆయిల్ పామ్ తోటల్లో అంతర్ పంటగా కోకో సాగుతో ఆదనపు ఆదాయం పొందవచ్చునని ఆమె సూచించారు. కోకో పంట సాగుచేస్తున్న రైతులు తగు యాజమాన్యం పద్దతులు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆమె తెలిపారు . కోకో పంటలో ప్రధానంగా రైతులు కొమ్మ కత్తిరింపులు చేయాలని తెలిపారు. కొమ్మ కత్తిరింపు చేయడం వలన మొక్కకు గాలి వెలుతురు సమృద్ధిగా తగిలి పురుగు తెగుళ్లు నివారించడమే గాక , కాపు అధికంగా వచ్చే అవకాశం వుందని ఆమె తెలియచేశారు. ఈ సందర్భంగా కోకో బీన్స్ పల్లియ పెట్టిన విధానం గూర్చి రైతులకు తెలియచేశారు . కొత్తగా కోకో మొక్కలు వేయదలచిన రైతులకు సబ్సిడీపై మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాడ్బరీ ప్లాంటేషన్ మేనేజర్ , గ్రామ ఉద్యానవన సహాయకులు తోపాటు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు స్వీకరణ

-తహసిల్దార్ పి బాలకు పలువురు వినతులు అందజేత -త్వరితగతిన సమస్యలు పరిష్కారానికి చర్యలు-వినతులు స్వీకరించిన తహసిల్దార్ పి బాల

గరుగుబిల్లి, మార్చి 17, మేజర్ న్యూస్:

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని మండల తహసిల్దార్ పి బాల అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ వినతులను అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూములకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాలకు చెందిన పలువురు విన తులను అందించారు. అనంతరం తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 17, (మేజర్ న్యూస్).

జియ్యమ్మ వలస శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రం దగ్గరలో ఉన్న శ్రీ సత్యసాయి ప్రశాంతి మందిరం, జియమ్మవలస లో చలివేంద్రం, మజ్జిగ పంపిణి సోమవారం చేశారు.పదవ తరగతి పరీక్షలు ఉన్నంత వరకు పిల్లలకు మజ్జిగ పంపిణి చేయుడం జరుగుతుందని నిర్వాహకులు కోలక నాగరాజు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం లో గంట శంకర నారాయణ,మజ్జి సింహాచలం, బొడ్డేపల్లి లక్ష్మి నారాయణ, లచ్చిరెడ్డి రమేష్ నాయుడు దాతలు విరాళాలు ఇవ్వటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు సేవా లో పాల్గున్నారు.

వెలుగు ద్వారా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 17 (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో వెలుగు సంస్థ ద్వారా సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించే కాయగూరలు, ఆకుకూరల అమ్మకాలను సోమవారం ప్రారంభించారు. ఎంపీడీవో సాల్మన్ రాజు ఈ స్టాల్ ను ప్రారంభించారు. వెలుగు, డ్వాక్రా మహిళా సంఘాలు ద్వారా పలు గ్రామాల్లో కేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించే కాయగూరలను అమ్ముతున్నట్లు వెలుగు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు నాగేశ్వరరావు, సుందరారావు, ప్రసాదరావు, కరువులు, చంద్రయ్య వ్యవసాయ సిబ్బంది నిర్మల తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై దుమ్ము,ధూళి,ఎగర కుండా చర్యలు చేపట్టిన పోలీస్ శాఖ

-పెదగుడబ రహదారి పరిధిలో ట్యాంక్ తో వాటరింగ్ ఎ-గ్రామస్తులు దూలి,దుమ్ము వల్ల ఇబ్బందులు పడకుండా చర్యలు -ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి

గరుగుబిల్లి,మార్చి17,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని పెదగుడబ గ్రామ రహదారి పరిధిలో దుమ్ము,దూళి ఎగరకుండా ఉండేలా మండల పోలీస్ శాఖ తగు చర్యలు చేపడు తోంది. ఈమేరకు స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు గడిచిన కొద్ది రోజుల నుంచి ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్ తో రహదారిపై వాటరింగ్ చేయిస్తున్నారు. పెదగు డబ గ్రామ సమీపంలోని క్వారీ వాహనాలు వల్ల రహదారిపై దుమ్ము ధూళి ఎగురుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా వాటర్ ట్యాంకర్ తో వాటరింగ్ చేయించడం జరుగుతుందని స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు తెలి పారు. రహదారి పరిధిలో దుమ్ము, ధూళి,ఎగరకుండా ప్రజల సౌకర్యార్థం వాటరింగ్ చేయించడం జరుగుతుం దన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్ ఈశ్వరరావు,తదితరులు పాల్గొన్నా రు.

ఐటిడిఎ గ్రీవెన్స్ కు 54 వినతులు

సీతంపేట మార్చి 17మేజర్ న్యూస్

సీతంపేట, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 54 మంది వినతి పత్రాలు సమర్పించారు.బామిని మండలం బొడ్డగూడ గ్రామానికి చెందిన బిడ్డిక సింగన్ని కిరాణా షాపు లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన బిడ్డిక అప్పారావు చేపల చెరువు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం ఇసపరాయిగూడ గ్రామానికి చెందిన సవర ఎల్లయ్య తమ గ్రామానికి వరద గోడ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.మండ గ్రామానికి చెందిన నిమ్మక పార్వతి ఎన్టీఆర్ జలసిరి పథకం కింద బోరు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.మెలియాపుట్టి మండలం ఎగువబగడ గ్రామానికి చెందిన సవర అర్జున్ మేకల లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం నౌగూడ గ్రామానికి చెందిన సవర ఆనందరావు ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం ఎర్రకువ్వారిగూడ గ్రామానికి చెందిన సవర రవితేజ ఏదైనా జీవనోపాధి కల్పించాలని మనకి పత్రం సమర్పించారు.బూర్జ మండలం అల్లిపల్లి గూడ గ్రామానికి చెందిన సవర లక్ష్మి వ్యవసాయ నిమిత్తం నీటి ఇంజను, పైపులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.జజ్జువ గ్రామానికి చెందిన రాకేష్ తమ గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. లాడ గ్రామానికి చెందిన ప్రసాద్ తమ గ్రామానికి చెక్ డ్యాంలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.వజ్రాయిగూడ గ్రామస్తులు కొండ చీపుర్లు అమ్మడానికి తీసుకెళ్లే వాహనాలకు ఐటీడీఏ నుంచి అనుమతి ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.బంగి గూడ గ్రామానికి చెందిన జయరాజు పీఎం జన్మన్ ద్వారా గృహం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డీఈవో కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, ఇతర సెక్టోరల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్చి 21న జాబ్ మేళా

-ఇంచార్జి పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి

సీతంపేట మార్చి 17 మేజర్ న్యూస్

సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన సీతంపేట వైటీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ, అసెంబ్లీ ట్రైనీ, ప్రొడక్షన్ ట్రైనీ, మిషన్ ఆపరేటర్‌లి ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు గల యువతీ యువకులు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో 6 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. 6 కంపెనీల్లో 250 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి 16,000/- నుండి 20,000/- వరకు వేతనం ఇవ్వబడును.ఆసక్తి గల వారు వివరాలకు 7032060773 79937957969154662567 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అగ్ని గంగమ్మ దర్శించుకున్న తెదేపా బృందం

పార్వతీపురం రూరల్ మార్చి 17 (మేజర్ న్యూస్):

మండల మరియు పట్టణానికి చెందిన తెదేపా కౌన్సిలర్లు ,కార్యకర్తలు, కీలక నాయకులు అగ్ని గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన బందుగాం బ్లాక్ నీలవడి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అగ్ని గంగమ్మ అమ్మవారు ను సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజకీయాల్లో అరంగేట్రం చేసి పెను సంచనాల సృష్టిస్తున్న స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మరింత పదవులు రావాలని, ప్రజలకు సేవ చేసేందుకు ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మొక్కలు చెల్లించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని పండగలు రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా కౌన్సిలర్ మాజీ సైనికుడు కోరాడ నారాయణరావు అన్నారు. ఈ ప్రాంతంలో వెలిసినటువంటి అగ్నిగంగమ్మ తల్లి ఎంతో ప్రత్యక్ష దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది అగ్నిగంగమ్మ తల్లి జాతర ఎంతో వైభవంగా అతిపెద్దల మధ్య నిర్వహిస్తుంటారు ఆంధ్ర ఒరిస్సా ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీరుస్తుంటారు. ప్రభుత్వము ఈ ఏడాది అగ్నిగంగమ్మ జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతుండడం ఎంతో హర్షించదగ్గ విషయం అని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తేదేపవర్గాలు కోరాయి.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరణ

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి... ఎంపీడీవో పైడితల్లి వెల్లడి

గరుగుబిల్లి,మార్చి17, మేజర్ న్యూస్:

అర్హులైన వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరిం చడం జరుగుతోందని మండల పరి షత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి తెలిపారు.మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 21 నుంచి 60 సంవత్సరాలలోపు వయస్సు గల బిసి,ఇబిసికి చెందిన వారు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీ డీవో పైడితల్లి కోరారు. అదేవిధంగా దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయముకు అందజేయాల్సి ఉందన్నారు. అలాగే టైలరింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

వేతనదారులకు కనీస వేతనం అందాలి

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి-పనులు జరిగే ప్రదేశంలో మంచినీటి సౌకర్యం,టెంట్ లు ఏర్పాటు చేయాలి-ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాలి-పెద్దూరులో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి, మార్చి17, మేజర్ న్యూస్:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారు లకు కనీస వేతనం అందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధి లోని పెద్దూరు గ్రామంలో చేపడు తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం పరిశీలిం చారు. ఈసందర్భంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించిన మస్తర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించిన అనంతరం తగు సూచనలు సలహాలు అంద జేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు కొలతలు ఇవ్వాలని పేర్కొన్నారు.కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందాలని,ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉష్ణో గ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పనిచేసే చోట నీడ ఉండే విధం గాను, త్రాగునీటి సౌకర్యం కల్పిం చాలని తెలిపారు.ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొ న్నారు.

గొలుసు దొంగతనాల నిందితుడి కోసం డ్రోన్ ద్వారా గాలింపు

-మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు ముమ్మర గాలింపు -స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి -పలు ప్రాంతాలలో డ్రోన్ ద్వారా ముమ్మర గాలింపు చర్యలు

గరుగుబిల్లి, మార్చి17, మేజర్ న్యూస్:

పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని గరుగుబిల్లి, సీతానగరం, మరియు బలిజిపేట మండలాల మారుమూల ప్రాంతాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పట్టుకోవడానికి గరుగుబిల్లి పోలీ సులు తీవ్రంగా గాలిస్తున్నారు. సదరు నిందితుడు నల్లని పల్సర్ మోటార్ సైకిల్ పై, ముఖానికి మాస్కు ధరించి, హెల్మెట్ పెట్టుకుని, తన గుర్తింపును దాచిపెట్టి, గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల్లో ఒంటరిగా వెళుతున్న మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణా లను లాక్కోవడం జరుగుతుందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు వెల్లడించారు. సదరు వ్యక్తి బస్సు కోసం లేదా, పొలం పనుల కోసం వెళుతున్న ఒంటరి మహిళలతో మంచిగా మాట్లాడి, బండిపై లిఫ్ట్ ఇస్తానని నమ్మించి, కొంత దూరం తీసుకెళ్లి, నిర్మానుష్య ప్రాంతాల్లోకి వెళ్లిన తరువాత, చుట్టుపక్కల ఎవరూ లేని సమయంలో, మెడలో ఉన్నబంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొ ని పారిపోతున్నాడన్నారు. ఈసంఘ టనలు గతంలో గరుగుబిల్లి ప్రాంత%శీ% లో జరిగినందున సోమవార పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాలు మేరకు శివ్వా%శీ% తదితర గ్రామాల్లో సి సి ఎస్ ఎస్ ఐ తిరుపతిరావు, స్థానిక హెడ్ కానిస్టేబుల్ జి రామ, డ్రోన్ హ్యాండిలర్ దేముడుబాబు ఆధ్వ ర్యంలో సదరు నిందుతుడిని పట్టు కోవడానికి ముమ్మరంగా ప్రయ త్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో బాగంగా మండలంలోని మారుమూల ప్రాంతాలలో చైన్ స్నాచెర్ ని పట్టుకోవడానికి, నాటు సారా బట్టీలు కనుగొనడానికి మరి యు పేకాట స్థావరాలను కనిపెట్ట డానికి ఈరోజు వివిధ ప్రాంతాలలో డ్రోన్ ఎగురవేసి గాలించామన్నారు. సదరు చైన్ దొంగతనాల వ్యక్తి గురిం చి, పేకాట మరియు, నాటు సారా గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే, డయల్ 100 లేదా, 112 నంబర్లకు పోలీస్ స్టేషన్ లకు ఫోన్ చేసి తెలియజేయాలని ఎస్ ఐ రమేష్ నాయుడు తెలిపారు. సమా చారం ఇచ్చిన వారికి తగిన పారి తోషికం అందజేయడం జరుగు తుందని ఎస్సై రమేష్ నాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా సమా చారం అందజేసిన సదరు వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచనున్నా మన్నారు.

మండలంలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 17, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు తెలుగు పరీక్షను విద్యార్థులు ఆందోళన లేకుండా ప్రశాంతంగా రాశారు. మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ ఐదు పరీక్ష కేంద్రాల్లో మొత్తం విద్యార్థులు 807 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 803 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరు హాజరయ్యారు. భద్రగిరి బాలుర గురుకులం, పిటిజి,టిక్కబాయి, రేగిడి, జిల్లా ఉన్నత పాఠశాల కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారని మండల విద్యాశాఖ అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఐదు కేంద్రాల్లో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ ను విధించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే%శీ%దుకు సహకారం అందించారని అన్నారు.

శివ్వాంలో ఘనంగా రేగాలమ్మతల్లి అమ్మవారి పండుగ ప్రారంభం

-రేగాలమ్మతల్లి అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవం -రేగాలమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా తరలి వచ్చిన భక్తులు -అమ్మవారి ఘాటాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు -గ్రామదేవత పండుగ సంద ర్భంగా సాంస్కృతి కార్యక్ర మాలు ఏర్పాటు

గరుగుబిల్లి, మార్చి 17,మేజర్ న్యూస్:

మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో శ్రీరేగాలమ్మ తల్లి గ్రామ దేవత పండుగ ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీరేగాలమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా గడిచిన కొద్ది రోజుల నుంచి గ్రామంలో అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవము నిర్వహిస్తు న్నారు. అమ్మవారి ఘటాలు తిరువీధి మహోత్సవ%శీ% సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నుంచి బుధవారం వరకు శ్రీరేగాలమ్మతల్లి గ్రామదేవత పండుగను నిర్వహిస్తున్నారు. గ్రామదేవత పండుగ సంద ర్భంగా బంధువులు, భక్తులు, అధిక సంఖ్యలో తరలి వచ్చా రు.అదే విధంగా శ్రీరేగాలమ్మ తల్లి గ్రామ దేవత పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -ప్రభుత్వ%శీ% నిర్దేశించిన ప్రకారం మెనూ అమలు చేయాలి

గరుగుబిల్లి, మార్చి17,మేజర్ న్యూస్:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారం భోజనం పెట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకం అమలను పరిశీలించారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పంటలను పరిశీలించి రుచి చూశారు అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన మెనూను అమలు చేయాలన్నారు. ప్రభు త్వ%శీ% నిర్దేశించిన ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు మెనూను అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

జనావాసా ల మధ్య ఏనుగుల జోన్ పెట్టొద్దు

-గ్రామ ప్రజలు, ప్రజా సంఘాల కలెక్టరేట్ వద్ద ధర్నా

పార్వతీపురం, మార్చి 17, మేజర్ న్యూస్ :

జనావాసాల మధ్య ఏనుగుల జోన్ పెట్టొద్దని కలెక్టరేట్ ధర్నా నిరసన మార్చి 17 పార్వతీపురం సుందరయ్య భవనం నుండి గ్రామాల ప్రజలు ప్రజా సంఘాలు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీచేపట్టారు.ధర్నా అనంతరం వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు అందజేశారు.అనంతరం డిఎఫ్ఓ పిలుపు తో వారి ఆఫీసుకు వెళ్లి సమస్య ఇబ్బందులు వివరించారు . ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ ఏనుగుల జోన్ పెట్టడం ప్రభుత్వ నిర్ణయమని మీ సమస్యలుమీరు చెప్పినది పరిశీలిస్తామని తెలియజేశారు. ధర్నాకు హాజరైన ప్రజలు కమిటీ నాయకులు ఏనుగులు జోన్ ప్రతిపాదన ఉపసంహరించాలని లేనిచో అందోళనను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ధర్నా నుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులురెడ్డి వేణు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మ నాయుడు, తదితరులు మాట్లాడుతూ సీతానగరం మండలం అప్పయ్య పేట, రేపటి వలస, తామర కండి, జోగింపేట, గుచ్చిమి, తాన్న సీతారాంపురం చిన్నారాయుడిపేట, రేపటి వలస కొండపైన జనావాసాల మధ్య ఏనుగులు జోన్ ఏర్పాటు ప్రతిపాదన రద్దు చేయాలి, 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న గిరిజనులు దళితులు,బి.సిలు పేదలు భూములకు పట్టాలు ఇవ్వాలి పంటలకు వారి బ్రతుకులకు రక్షణ కల్పించాలి. కొండ వాగు నీరు 10 గ్రామాలు 3వేలమంది రైతులుకి సాగు నీరు చెరువులకు వచ్చే ఏర్పాటు చేయాలి. ప్రజా సంఘాల కార్యచరణ కమిటీ గ్రామాల ప్రజల విజ్ఞప్తి, ధర్నా వినతి సీతానగరం, పార్వతీపురం మండలాలలో గల అప్పయ్య పేట, రేపటివలస, జోగిపేట , గుచ్చిమి, రేపటి వలస,అంటివలస తాన్నిసీతారాంపురం, చిన్నారాయుడిపేట 1100 ఎకరాల కొండ సరిహద్దుల్లో ఏనుగుల జోన్ పేరుతో ఫారెస్ట్ అధికారులు చేపట్టిన కందకాల త్రవ్వకాల రైతులకు ప్రజలకు తెలపకుండా గ్రామ సభలు జరపకుండా పనులు చేపట్టారు పనులను నిలుపుదల చేయాలని, ఏనుగులు జోన్ ను పార్వతీ పురం మన్యం జిల్లా నడి బొడ్డున ఉన్న సీతానగరం మండలం లో పెట్టడం అంటే ఆ మండలాలు, జిల్లా ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడట దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. ఏనుగులు ను ఎక్కడ నుండి వచ్చాయో అక్కడ కి తరలించాలి, ఈ ప్రాంతం లో కందకాలు ట్రెంచ్ కటింగ్ లు తవ్వకాలు చేపట్టడం వలన గిరిజనులు ,దళితులు, పేదలు గత 50 సంవత్సరాల నుండి పెంచుకున్న తోటలు, భూమి ములు నాశనం అవుతున్నాయని కొందరికి పోడు పట్టాలు, లీజు పట్టాలు, ఉండి, సాగు పట్టాలు ఇవ్వాలని, సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు వారి కి రక్షణ కల్పించాలని, దౌర్జన్యంగా ఫారెస్ట్ అదికారులు తవ్వకాలు చేస్తున్నారు, జనావాసాల మధ్య ఏనుగుల జోన్ ఏర్పాటు చెస్తే మన్యం జిల్లా లో జనం బ్రతక లేరని ఇప్పటి కే అనేక మండలాల్లో వ్యక్తులు ను చంపుతూ, పంట లను నాశనం చేస్తున్నాయని ఇక్కడ అదే చేస్తాయని ప్రజలకు భయాందోళనలతో ఉన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

-టిడ్కో గృహాల నిర్వాసితులు

పరవాడ, మార్చి 17, మేజర్ న్యూస్:

గొర్లివానిపాలెం పంచాయతీ పరిధి టిడ్కో గృహాల ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అక్కడి నివాసితులతో కలిసి ఐద్వా అధ్యక్షురాలు పి మాణిక్యం ఆధ్వర్యంలో ఎంపీడీవో ఇంచార్జ్ ధర్మారావు కు , పంచాయతీ కార్యదర్శి తనుశ్రీ కి సోమవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్షురాలు మాణిక్యం మాట్లాడుతూ టిడ్కో గృహాల కాలనీలో వీధి దీపాలు లేక అక్కడి నివశించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో దొంగతనాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీడ్కో గృహాల సముదాయాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బంది తొలగించకపోవడంతో రాకపోకలు సాగించే ప్రజలకు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేషన్ బండి కూడా టిడ్కో గృహాల వద్దకు రావడం లేదని తెలిపారు. టిడ్కో గృహాల్లో దొంగతనాలు నివారించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఈ విషయమై ఇదివరకే పోలీస్ వారికి పిర్యాదు చేసామని తెలిపారు.ఈ సమస్యపై స్పందించి టిడ్కో గృహాల వద్ద మౌళిక వసతులతో పాటు ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేయాలని వినతిపత్రం ద్వారా పంచాయతీ కార్యదర్శిని,ఎంపీడీవోను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో టిడ్కో గృహాల కమిటీ సభ్యులు బంగారమ్మ, ఇందుమతి, సూరమ్మ, పి.లక్ష్మి, అన్నపూర్ణ, తదితర మహిళలు పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ పరీక్షలు

దుంబ్రిగుడ, మార్చి 17, మేజర్ న్యూస్:-

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించిన పరీక్ష కేంద్రంలోని గదులు చెత్త చెదారాలతో నిండిపోయాయి. చెత్త చెదారాల నడుమ విద్యార్థులు కూర్చొని పరీక్ష రాయాల్సి వచ్చింది. సంబంధిత పాఠశాల యాజమాన్యం శుభ్రం చేయించకుండా వదిలేయడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. కేటాయించిన గదుల్లో విద్యుత్తు సౌకర్యం లేక ఉక్కపోతతోనే పరీక్షలను విద్యార్థులు రాయాల్సి వచ్చింది. ముందస్తుగానే పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై జిల్లా యంత్రాంగం దృష్టిసారించి ఇక్కడి కేంద్రంలో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. విద్యార్థులకు పోలీసులు తనిఖీలు చేపట్టి కేంద్రాలకు పంపించారు.

కౌలు రైతులకు న్యాయం చేయాలి ,రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు డిమాండ్.

కే. కోట పాడు ,మార్చి ,17 (మేజర్ న్యూస్)

మండలం కౌలు రైతుల కోసం కౌలు ముసాయిదా చట్టం ఈ శాసనసభలో ఆమోదింపు చేయాలని స్థానిక ఎమ్మార్వో గారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన బాబు మరియు ప్రజా సంఘాలు కన్వీనర్ ఎర్ర దేవుడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మొత్తంలో 70 నుండి 8 శాతం కౌలు రైతులు భూమిని సాగు చేస్తున్నారు. వారికి సి సి ఆర్ కార్డులు అందజేసి స్కేల్ ఫైనాన్స్ క్రింద రుణ సదుపాయం కల్పించాలని. గత వైఎస్ఆర్ ప్రభుత్వం కౌలు రైతు చట్టం కౌలు రైతులకు ఎటువంటి సదుపాయాలు కల్పించుకుండా భూ యజమానులకు లాభం వచ్చినట్టు కౌలు రైతులకు అన్యాయం చేసింది. ఇప్పుడు కూటమిప్రభుత్వం ఎన్నికల ముందు ఆమె ఇచ్చి ఇప్పుడు అమలు చేయలేదు, అందువలన కౌలు రైతు చట్టం పగడ్బందీగా అమలు చేసి, కౌలు రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర దేవుడ సబ్బవరపు ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు. య ర్రా దేముడుఅభినందనలతో!

పాముకాట్లకు గిరిజనులు

దుంబ్రిగుడ, మార్చి 17, మేజర్ న్యూస్:-

మండలంలో మిరియాల సేకరణలో గిరిజన రైతులు పాముకాట్లు బారిన పడుతున్నారు. దుంబ్రిగుడ పీహెచ్సీలో ముగ్గురు గిరిజనులు పాముకాటుకు గురయ్యి ఆసుపత్రిని ఆశ్రయించారు. మిరియాల సేకరించే సమయంలో కాటు వేస్తుండడంతో గిరిజనులు అస్వస్థతకు గురయ్యి ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. స్థానిక పీహెచ్సీలో రంగిలిసింగి, ముసిరి గొందిగుడ, శీలంగొంది గ్రామాలకు చెందిన గిరిజనుల మిరియాల పంట సేకరణలో పాముకాటుకు గురయ్యారు. వీరిని స్థానిక వైద్యాధికారి రాంబాబు వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రమాదకర పాములు కాకపోవడంతో ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారని ఆయన తెలిపారు.

మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో పోక్సో చట్టంపై అవగాహన

భీమునిపట్నం, మార్చి 17, మేజర్ న్యూస్ :

భీమునిపట్నం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశాఖపట్నం సిబిఐ కేసుల ప్రత్యేక ప్రధాన న్యాయమూర్తి సి. ఎన్. మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు వయసు ఉన్న ఆడపిల్లలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన లైంగిక కార్య కలాపాలకు పాల్పడిన కూడా వెంటనే వారి పై పోక్స్ చట్టం కింద పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలని చెప్పారు. వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీకృష్ణ, భీమిలి సి. ఐ. బి. తిరుమలరావు, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

భారీ వాహనాలను ఈ రోడ్డుపై నిషేధించాలి

- రాష్ట్ర వైసీపీ కార్యదర్శి

మునగపాక మార్చి 17 మేజర్ న్యూస్

అనకాపల్లి బైపాస్ నుంచి అచ్యుతాపురం వెళ్లే రోడ్డుపై భారీ వాహనాలను రాకపోకలు నిషేధించాలని స్థానిక తహసీల్దారు ఎస్ ఆదిమహేశ్వరరావుకు ప్రతిపక్ష పార్టీ అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్ మాట్లాడుతూ క్వారీ లారీల అధిక లోడు, ఓవర్ స్పీడ్, చాలామంది రోడ్డు ప్రమాదంపై మరణిస్తున్నారని, పలు యాక్సిడెంట్లతో కాళ్లు చేతులు పోగొట్టుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ఇకపై ఇలాంటివి జరగకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని, లేనిపక్షంలో మా వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, రాంబిల్లి నేవల్ బేస్ కు అతిపెద్ద బండ రాయలు తరలించడంలో ఉన్న శ్రద్ధ, కూటమి నాయకుల బడా కాంట్రాక్టర్లు , ప్రజలు ప్రాణాలు పోతున్న ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ప్రసాద్ అన్నారు, ఈ అక్రమ క్వారీ మాఫియా పై మైనింగ్, ఆర్ అండ్ బి, ఆర్టీవో, పోలీస్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో హరిపాలెం సర్పంచ్, మారిశెట్టి సూర్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆదారి గణపతి అచ్చం నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, దాసరి అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీసెట్టి గంగ అప్పలనాయుడు, పెతకం శెట్టి రామజోగి నాయుడు, యందల హేమలత సింహాచలం నాయుడు , దొడ్డి బుజ్జి, ఉప సర్పంచ్ కాంద్రేగుల జగన్, తదితరులు పాల్గొన్నారు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 11 అర్జీలు

భీమునిపట్నం, మార్చి 17, మేజర్ న్యూస్ :

భీమిలి జోన్-%×% ,జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పి. జి. ఆర్. ఎస్.) కార్యక్రమంకు 11 అర్జీలు వచ్చినవని జోనల్ కమీషనర్ ప్రేమ ప్రసన్న వాణి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం: 04, ఇంజనీరింగ్ విభాగానికి - 07 వచ్చినవి.తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలిపారు

మునగపాక రామాలయమునకు విరాళములు

మునగపాక మార్చి 17 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక లో నూతనముగా నిర్మిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణం నకు ఉమ్మలాడ ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు 25,000/ మరియు నాగులపల్లి మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట భాస్కరరావు, జగదీశ్వరి దంపతులు=10,000/ విరాళంగా ఆలయ ప్రతినిధులు దిమ్మల అప్పారావు, దిమ్మల నూకరాజు, కోనపల్లి రామ మోహన్ రావు, దిమ్మల శివ,తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం బాలల హక్కులపై ప్రత్యేక దష్టి.

-రాష్ట్ర బాలలరక్షణ హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ కె.అప్పారావు.

పలాస,మార్చి 17,మేజర్ న్యూస్.

రాష్ట్ర ప్రభుత్వం బాలల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా బాలసదనం,అంగన్వాడీ కేంద్రాలలో మౌళిక వసతులు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర బాలలరక్షణ హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ కె.అప్పారావు కోరారు. పలాస మండలం రంగోయి,పెంటిబద్ర అంగన్వాడీ కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు.భవనాల పరిస్థితిని చూసి మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. పెంటిభద్ర అంగన్వాడీ భవనం ఎదురుగా పాడుబడిన బావిని చూపి పిల్లలకు ప్రమాకరంగా ఉందని,బావిని తక్షణమే నిర్మూలించాలని ఆదేశించారు.అదే విధంగా అంగన్వాడీ,బాలసదనాలలో మధ్యాహ్న భోజన పథకాలను పరిశీలించి మెనూ,ఆహార పదార్థల నాణ్యతను చూశారు.బాలలు, బాలింతలు,గర్భిణీ స్త్రీలతో ఆయన స్వయంగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందుతుందో లేదో అడిగి తెలుసుకొని ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ పర్యటనలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ యు.లక్ష్మి ,బాలల రక్షణ అధికారి మెట్ట మల్లేశ్వరరావు,సమగ్ర శిక్షణ నుంచి జసిడిఓ ఎన్.నీరజ,జిల్లా బాలల రక్షణ విభాగం నుంచి డి.సీతారాములు,పలాస ఎంఇఓ 2 సత్యం, సూపర్వైజర్ లు సరస్వతి,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు

.కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు..

- గ్రామపంచాయతీ చర్యలు బేష్..- ట్రాఫిక్ సమస్య యధాతదం.- పోలీసులు దృష్టి సారించాలని విజ్ఞప్తులు.

నరసన్నపేట మార్చి 17 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మేజర్ పంచాయతీ సిబ్బంది ప్రధాన రహదారి ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతున్నారు. రోడ్లను ఆక్రమించుకొని వ్యాపార కార్యకలాపాలకు వినియోగించుకుంటున్న ప్రధాన రహదారి ప్రాంతాలలో ఆక్రమణలను జెసిబి సహకారంతో తొలగింపు ప్రక్రియను గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. మేజర్ పంచాయతీ చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, కళాశాల రహదారి ప్రాంతాలలో ఆక్రమణల అధికంగా ఉన్నాయని వాటిని కూడా తొలగింపు ప్రక్రియ చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాల నిర్వహణలో గ్రామ పంచాయతీకి అందరూ సహకరిస్తారని వారన్నారు. నరసన్నపేట పట్టణం రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న క్రమంలో పట్టణంలోని వ్యాపార కార్యకలాపాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని, వాహన వినియోగం పెరిగిందని దానివల్ల రోడ్లపై నిరంతరము ట్రాఫిక్ సమస్య ఉత్పనమవుతుందని, దానిని నివారించేందుకు, పట్టణ అభివృద్ధిని కాంక్షించి ప్రధాన రహదారి వెడల్పు ప్రక్రియను గత ప్రభుత్వంలో చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి సెంటర్ డివైడర్ ఏర్పాటుచేసి ఇరువైపులా కాలువల నిర్మించారు. అయితే ప్రస్తుతం ఇరువైపులా ఉన్న కాలువలను, వెడల్పు చేసిన రోడ్డు భాగాన్ని ఆక్రమించుకోవడంతో గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది ప్రస్తుతం ఆక్రమణలు తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు రోడ్డెక్కిన వ్యాపారాన్ని అదుపు చేసేందుకు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాలు హర్షనీయం. ట్రాఫిక్ సమస్య యదాతదం:: ట్రాఫిక్ సమస్య మాత్రం రోడ్లపై ఉన్న తోపుడు బళ్ళు, దుకాణదారుల హెూర్దింగులు వల్ల తీరేటట్టు కనిపించడం లేదు. ప్రధాన రహదారిపై వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి పోలీసులు చర్యలు చేపట్టాలని, రహదారికి ఇరువైపులా ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తూ ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తున్న వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలని, అప్పుడే ట్రాఫిక్ సమస్య కొలిక్కి వస్తుందని పట్టణ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పలాస లో భారీ చోరి.బంగారం,వెండి,నగదు అపహరణ.

పలాస,మార్చి 17,మేజర్ న్యూస్.

పలాస లో ఆదివారం రాత్రి భారీ చోరి జరిగింది.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కాశీబుగ్గ గాంధీనగర్ వివేకానంద కోలనీలో నివాసం ఉంటున్న మెట్ట సుదర్శనరావు ఇంటిలో చోరీ జరిగింది.12 తులల బంగారం,30 తులాల వెండి, లక్ష రూపాయలు నగదును అపహరించారు. బాధితులు,కాశీబుగ్గ పోలీసులు తెలిపిన కథనం మేరకు మెట్ట సుదర్శనరావు తన భార్య భానుమతితో కలిసి ఈ నెల 8వ తేదిన దైవ క్షేత్రాలను దర్శించుకునేందుకు వెళ్లారు. సోమవారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళాలను పగలగొట్టి ఉండడాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంటిలోపలకు వెళ్లి చూసినప్పటికి బీరువా తలుపులు తెరిచి ఉండడం ఇంటిలో సామాగ్రి చిందరవందరగా పడి ఉండడాన్ని పరిశీలించి కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు.అప్పటికే బీరువాలో ఉన్న 12 తులాల బంగారం,30 తులాల వెండి, లక్ష రూపాయలు నగదు అపహరణకు గురయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు శ్రీకాకుళం క్లూస్ టీం సిబ్బంది పరిశీలన చేశారు.ఈ మేరకు కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ సి.ఐ పి.సూర్యనారాయణ తెలిపారు.ఇటీవల పలాస కాశీబుగ్గలో వరుస దొంగతనాలు తో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.చోరీకి పాల్పడుతున్న వక్తులు ఒంటరి ఇళ్లు,ఒంటిరి మహిళలు, తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు.ఇటీవల కాశీబుగ్గ మారుతీనగర్,శివాజీనగర్ వంటి పలు ప్రాంతాలలో చోరీ జరినప్పటికీ పోలీసులు అప్రమత్తం కాకపోవడం, క్రైం పార్టీ పర్యవేక్షణ లేకపోవడంతో దొంగలు ఇష్టారాజ్యంగా మారిందని పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

పాలిటికల్, సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టర్ లగుడు గోవిందరావు కు గౌరవ డాక్టరేట్...

కే కోటపాడు, మార్చి, 17 (మేజర్ న్యూస్)

పొలిటికల్, సోషల్ సర్వీస్ రంగంలో గత మూడు దశాబ్దాలుగా అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు రక్త దానం శిబిరాలు మెడికల్ క్యాంపులు ఐ క్యాంపులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు లగుడు ఫౌండేషన్,లగుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా నేపథ్యం, ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, కమ్యూనిటీ ఉద్యమాలు ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రాంతీయ ఉద్యమాలు నేపథ్యంలో జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు ఈ నెల 23 వ తేదీన పాండిచ్చేరిలో జరిగే స్నాతకోత్సవంలో ప్రొఫెసర్ ,మేధావులు, ప్రముఖులు, చేతులతో ప్రదానం చేయడం జరుగుతుంది.ఇప్పటికే అనేక పలుమార్లు డాక్టర్ లగుడు గోవిందరావు కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది.మొన్న డిల్లీ యూనివర్సిటీ లో సోషల్ సర్వీస్ విభాగంలో సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు, వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కమీషన్ న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయగా నేడు పాండిచ్చేరిలో జరిగే స్నాతకోత్సవంలో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని దీనితో ఏడువ గౌరవ డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ

రావికమతం మార్చి 17 మేజర్ న్యూస్:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని టి. అర్జాపురం బాల వరసిద్ధి వినాయక ఆలయ అర్చకులు గుంటూరు లక్ష్మణరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన విద్యార్థులు సోమవారం పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనేందుకు వెళుతూ వినాయక దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పరీక్ష లకు ఉపయోగపడే అట్టలు, పెన్నులు కానుకగా అందించారు.

మాడుగుల లొ టిడిపి మండల పార్టీ సమావేశం

వి మాడుగుల మేజర్ న్యూస్

మాడుగులల్లో టిడిపి మండల ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు హాజరయ్యారు ఈ సమావేశం మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉదూరు దేవుడు. అధ్యక్ష వహించారు ఈ కార్యక్రమంలో బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ ఈనెల 22. లోగా ఎస్సీ, ఎస్టీ బీసీ ఓసి రుణానికి దరఖాస్తులు పెట్టుకోవాలని మండలంలో గల రైతు సోదరులకు మంజూరైన వ్యవసాయ పరికారా లు నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకున్న ప్రతి వారు సభ్యత్వం కార్డులు తీసుకో తీసుకోవాలని అన్నారు సభ్యత్వంఉన్న ప్రతి కార్యకర్త కి ఇన్సూరెన్స్ సదుపాయం గురించి తెలియజేయడం జరిగింది అలాగే కుటుంబ సాధికార మిత్రులు నూతనంగా ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రతి 60 మంది ఓటర్లకి ఒక మగ ఆడ సాధికార మిత్రులని 22వ తేదీ కి ప్రతి బూత్ కి ఎంతమంది అవసరమో అంత మందిని నియమించాలని ఆయన అన్నారు ఆయన మండల పార్టీ నాయకులకు సూచించారు స్థానిక సంస్థ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని అందరూ కష్టపడి పని చేయాలని ఆయన మండల నాయకులకు సూచించారు ఏప్రిల్ మే జూన్ నెలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో కూటమి నాయకులందరూ కలిసి పని చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రంజిత్ వర్మ జిల్లా పార్టీ బీసీ ఆర్గనైజర్స్ లెక్కల కాశిబాబు ఎస్సీ సెల్ నాయకులు మరువాడ ఈశ్వరరావు గొల్లవెల్లి శ్రీరామ్ మూర్తి తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ రాజ్ కుమార్ మాజీ ఎంపీపీ ఓంద్రు కృష్ణ గంగమ్మఎం పీ టీ సీ లు సర్పంచ్ లు తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు నీటి సంఘం అధ్యక్షులు బూత్ ఇన్చార్జిలు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

అక్రమ క్వారీ మాఫియా పై చర్యలు తీసుకోవాలి- బొడ్డేడ ప్రసాద్

మునగపాక మార్చి 17 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ ప్రసాద్ క్యాంప్ కార్యాలయం నందు సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల వారి క్వారీ లారీలు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం ప్రజలను భయంభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు, ఈ పెద్ద లారీలు రోడ్డు ప్రమాదాలు తో చాలామంది మరణించారని, అంగవైకల్యం పొందారని, నిన్న టిడిపి నాయకుడు మెయిన్ రోడ్ జంక్షన్ లోనే మరణించాడని, నెంబర్ ప్లేట్లు లేని లారీల ప్రయాణం, ఇవి ఏమీ పట్టనట్టు అధికారులు చోద్యం చూస్తున్నట్లు పలు అనుమానాలకు తావిస్తుందని, ఆర్ అండ్ బి, రెవెన్యూ, మైన్స్, విజిలెన్స్, ఆర్టీవో, పోలీసు శాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ భారీ వాహనాలను ఈ రోడ్డుపై ప్రయాణం చేయకుండా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని బొడ్డెడ ప్రసాద్ హెచ్చరించారు, ఈ పెద్ద క్వారీ లారీలు యాక్సిడెంట్ చేయడం, పోలీస్ స్టేషన్లో లొంగిపోవడం, మృతుని బంధువులను ఇన్సూరెన్స్ క్లెమ్ చేసుకోండి అని నిర్లక్ష్య%శీ% సమాధానం తో అధికారులను మేనేజ్ చేసుకుని మరలా యధావిధిగా వారి పని చేసుకోనిపోవడం , యాక్సిడెంట్ అయిన రెండు రోజులు భారీ వాహనాలను నిరోధించడం, మరల యధావిధిగా అక్రమ క్వారీ మాఫియా లారీ యజమానులు పనులకు ఆటంకం లేకుండా అధికారుల వత్తాసు పలకడం విచారకరమని అన్నారు, మునగపాక గ్రామానికి చెందిన టెక్కలి సురేషు, మాడ కన్నారావు, మల్ల దేవకి, చాలామంది ఈ లారీల అతివేగం వల్ల మరణించారని, పోలీస్ కేసు నమోదు కాని చాలామంది హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అన్నారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి భారీ వాహనాల రాకపోకలను నిరోధించాలని లేనిపక్షంలో మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, ఈ సమావేశంలో అచ్యుతాపురం మండల వైసీపీ అధ్యక్షులు, హరిపాలెం సర్పంచ్ మారిశెట్టి సూర్యనారాయణ, కసింకోట మండల వైసీపీ కన్వీనర్ మలసాల కిషోర్, మునగపాక మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, దాసరి అప్పారావు, కర్రీ పెద్దబ్బాయి, బీసెట్టి గంగప్పలనాయుడు, కాంద్రేగుల జగన్, ఆడారి కాశి బాబు, తదితరులు పాల్గొన్నారు

పదో తరగతి పరీక్షా కేంద్రన్ని పరిశీలించిన లి

-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,మార్చి,17,మేజర్ న్యూస్:

పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆయన స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పెద్దిపాలెంలో యాక్టివ్ మూమెంట్ వారి ఫిజియోథెరపీ ఫిట్నెస్ %ఉ% వెల్నెస్ హబ్

ఆనందపురం మార్చ్17 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామంలో యాక్టివ్ మూమెంట్ వారి ఫిజియోథెరపీ ,ఫిట్నెస్ %ఉ% వెల్నెస్ హబ్ ద్వార అన్ని రకముల కీళ్ల నొప్పులకు ఫిజియోథెరపీ ఫిట్నెస్ పరికరాల ద్వారా నేచురల్ పద్ధతిలో చికిత్స అందించబడునని డాక్టర్ ఏ సాయిలత గారు పేర్కొన్నారు. సోమవారం ఆనందపురం కూడలిలో గోపి మెడికల్ షాప్ సమీపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేక సుధీర ప్రాంతాలకు వెళ్లి రోగులు ఇబ్బంది పడుతున్న దృశ్య ఆనందపురం పెద్దిపాలెంలో ఫిజియోథెరపీ ఫిట్నెస్ పరికరాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యానికి అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు కొవ్వు, ఊబకాయం ఉన్న వ్యక్తులకు ప్రత్యేకమైన తెరిపీల ద్వారా చికిత్స అందించబడుతుందన్నారు స్త్రీలకు ప్రత్యేకమైన ఫిట్నెస్ పరికరాల ద్వారా స్త్రీలలో వచ్చే సమస్యలను పరిష్కారానికి ఈ ఫిట్నెస్ తెరిపి ఎంతగానో దోహదపడుతుందన్నారు ఢిల్లీలో ప్రత్యేకమైన శిక్షణ పొంది గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇక్కడ యాక్టివ్ మూమెంట్ పేరట హాస్పటల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా మాన్యుల్ తెరిపి ,పిఎన్ఎఫ్,కప్పింగ్ థెరపి, స్ట్రెంగ్త్ శిక్షణ, కోల్డ్ అండ్ హార్ట్ తెరపి ద్వారా వివిధ రకాల వ్యాధులను నయం చేస్తున్నామన్నారు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఆదివారం 9 గంటల నుండి ఒంటిగంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరములో పలువురుకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి థెరిపి కొరకు ఆసుపత్రికి రావాలని సూచించారుఈ కార్యక్రమంలో డాక్టర్ భర్త పెద్దిపాలెం గ్రామానికి చెందిన ఆకులకార్యక్రమంలోడాక్టర్ భర్త పెద్దిపాలెం గ్రామానికి చెందిన ఆకుల దేవేంద్ర కుమార్ ,గోపి మెడికల్ షాప్ యజమాని కొట్యాడ గోపి, కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఉరిపోసుకుని వ్యక్తి మృతి

ఆనందపురం మార్చి 17 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం గ్రామానికి చెందిన పనికిల రమేష్ (26) ఉరిపోసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు మృతుడు తండ్రితో గొడవపడి గ్రామ సమీపాన ఉన్న వారి కల్లాల వద్దకు వెళ్లి పోసుకుని మృతి చెందాడు మృతుడు భార్య భారతిఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసులు నమోదు చేసుకొని ఉదయాన్నే భీమిలి పోస్టుమార్టంకు తప్పించారు ఈ కేసును అనంతపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ఏఎల్ పురంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

-రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ రాజా సూర్యచంద్ర

గొలుగొండ మార్చి 16 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం లో మేజర్ పంచాయతీ ఏఎల్.పురం పంచాయతీలో రూ.9లక్షలతో చేపట్టబోయే మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ ఎనిమిది నెలల కాలంలో రూ.78 కోట్లు వెచ్చించారని చెప్పారు. ఆ నిధులతో ఇప్పటి అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటివి నిర్మించడం జరిగిందన్నారు. కేవలం ఎల్ పురం పంచాయతీకే రూ.కోటి 27 లక్షలు కేటాయించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లుగా మారాయని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత, ఎంపిటిసి రుత్తల రామకృష్ణ, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, జనసేన బిసి సెల్ అధ్యక్షులు దొంగలరమేష్ , పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, బొడ్డు జమీలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీనివాసుని దర్శించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబం

-వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తుల మధ్య అన్న ప్రసాదం స్వీకరణ.

నర్సీపట్నం మార్చి 17 మేజర్ న్యూస్:

తిరుమల శ్రీనివాసుని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మావతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తుల మధ్య అన్నప్రసాద స్వికరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తిరుమల శ్రీ వేంకటేశ్వరుని కృపా కటాక్షాలు సర్వ జనులకు లభించాలని ఆకాంక్షించారు. దేవస్థానం వృద్ధి, భక్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన దంపతులను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు రంగనాయక మండపములో వేద పండితులు వేదాశీర్వచనము చేశారు.

నర్సీపట్నం మండలంలో ప్రశాంతంగా మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు నిర్వహణ.

-మండలంలో 1842 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు.

నర్సీపట్నం మార్చి 17 మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం మండలం ఎంఈఓ తలుపులు తెలిపారు. సోమవారం తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు తల్లి తండ్రులు పిల్లలను పరీక్ష కేంద్రాలకు తీసుకువచ్చారు. తొలిరోజు కావడంతో పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటలకు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పోలీసులు పంపించారు. ఎటువంటి ఎలాక్ట్రానికి పరికరాలు లోపలికి అనుమతించలేదు. సమస్యాత్మ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంచారు. నర్సీపట్నం మండలంలో 9 పరీక్షా కేంద్రాలలో 1853 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 1842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11 మంది పరీక్షకు హాజరు కాలేదు పరీక్షా కేంద్రాలకు ఎంఈఓ లను సైతం సెల్ ఫోన్లు అనుమతించలేదు. పరీక్షా కేంద్రాల్లో కూడా అనుమతి ఇవ్వలేదు. పటిష్టమైన బందోబస్తు తో పరీక్షలు నిర్వహించారు.

ఆదివాసీల సాగులో ఉన్న భూమికి అమెరికన్ పౌరుని పేరుతో రికార్డు మార్చారు.

-జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

గొలుగొండ మార్చి 16 మేజర్ న్యూస్

బుగత బంగారురావు, జాతీయ ఉపాధ్యక్షుడు, అఖిల భారత వ్యవసాయ %ఉ% గ్రామీణ కార్మిక సంఘం డిమాండ్:గొలుగొండ మండలం, పాత మల్లంపేట గ్రామం, సర్వే నంబర్ 850-1 లో 23 ఎకరాలకు గాను అమెరికన్ పౌరుడు దుగ్గిరాల బాలకృష్ణ పేరున గత నెల 24వ తారీఖు నాడు ప్రస్తుత తాసిల్దార్ శ్రీనివాస్ రికార్డ్ మార్చేశారని, ఈ భూమిలో గత 50 సంవత్సరాలుగా గదబపాలెం %ూ+% ఆదివాసీలు సాగు అనుభావంలో ఉన్నారని, వారికి తీరని అన్యాయం చేస్తున్నారని బంగారు రావు ఆరోపించారు. ఈరోజు అనగా మార్చి 17 సోమవారం నాడు గొలుగొండ మండలం కార్యాలయం వద్ద జరిగిన ఆదివాసీల ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
తమ సాగు హక్కులను గుర్తించాలని గతంలో ఆదివాసీలు పలు ఉద్యమాలు చేశారని గిరిజన కమిషన్ కూడా ఈ గ్రామాన్ని సందర్శించిందని, పాడేరు సబ్ కలెక్టర్, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సంయుక్తంగా విచారణ చేపట్టారని బంగారురావు గుర్తు చేశారు. గత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ 2023 జనవరి 3వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారికి నివేదిక ఇస్తూ, ఈ భూమిలో ఆదివాసీలే సాగులో ఉన్నారని నిర్ధారించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సాగులో ఉన్న వారికి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, పాత మల్లంపేట గ్రామ పంచాయతీకి సమాచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా తాసిల్దార్ శ్రీనివాస్ రికార్డ్ మార్చేశారని సుమారు 5 కోట్ల రూపాయలు విలువైన ఆదివాసీల ఆస్తిని భూమాఫియాకి అప్పగించడానికి ఇందుకు తెగించారని ఆయన అన్నారు. విజిలెన్స్ విభాగంతో సమగ్ర విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని అంతవరకు తాసిల్దార్ చేసిన మార్పులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలోను ఇతనినిసస్పెండ్ చేశారు:ప్రస్తుత తాసిల్దార్ %ూ%. రాయవరం మండలంలో పనిచేస్తున్నప్పుడు ఇటువంటి భూ అక్రమాలకు పాల్పడ్డారని, అప్పటి జిల్లా కలెక్టర్ రవి పట్ట%శీ%శెట్టి ఆయనను సస్పెండ్ చేసారని బంగారావు గుర్తు చేశారు. సంవత్సరంన్నర పాటు ఖాళీగా వుండి ఎన్నికల సమయంలో విధుల్లో చేరి, గొలుగొండ తాసిల్దారుగా ఈ భూమి కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన అన్నారు.బావ సాగులో లేడు గాని అతని బావమరిది ఉన్నాడట:%ూ.ా%. అజయ్ కుమార్, గౌరవ సలహాదార్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీల సాగు భూములపై కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా కాలంగా కన్ను వేసి ఆ భూములను కాజేయడానికి వివిధ రూపాల్లో ప్రయత్నాలు చేస్తూ వచ్చారని వాటిని ఆదివాసీలు ఐక్యంగా ప్రతిఘటించి నిలబడ్డారని అన్నారు. వక్కలంక సుధాకర్ అనే వ్యక్తి తనకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (%+ూ%) ఉందని కొద్ది రోజులు పాటు హడావిడి చేశాడని, తన పేరుతో రికార్డు మార్పు చేయాలని దరఖాస్తు చేశాడని, కానీ ఆ వ్యక్తి గాని అతని కుటుంబ సభ్యులు గాని సాగులో లేరని 2022 జూలై 11న అతగాడి దరఖాస్తును తిరస్కరించారని అజయ్ కుమార్ గుర్తు చేశారు. కాని నేడు ఆతని బావమరిది దుగ్గిరాల బాలకృష్ణ సాగులో ఉన్నాడని చెబుతూ ఫిబ్రవరి 24న, 23 ఎకరాల భూమికి ఆ వ్యక్తిని పట్టాదారుల ప్రస్తుత తాసిల్దార్ చూపించారని ఆయన ఆరోపించారు. బావ సాగులో లేడు కానీ అమెరిక బావమరిది సాగులో ఉన్నాడని ఇప్పటి రెవెన్యూ అధికారులు చెబుతున్నారని ఆయన అన్నారు.గత జిల్లా కలెక్టర్ ఆదేశాలపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికను అప్పటి %=ణఉ% అందజేశారని దాని ప్రకారం ఆదివాసీలు తప్ప మరెవరు ఈ భూమిలో సాగులో లేరని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులలో భాగంగా 2024 డిసెంబర్ 13న పాత మల్లంపేటలో రెవెన్యూ గ్రామసభ జరిగిందని అందులో ఆదివాసీలు పాల్గొని తాసిల్దార్ కు వినతి పత్రం కూడా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కానీ ఆ వినతి పత్రాన్ని వెబ్సైట్లో (%ూ+=ా%) నమోదు చేయకుండా తొక్కి పెట్టారని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని ఆదివాసీల ప్రయోజనాలను కాపాడాలని, పాత మల్లంపేట గ్రామాన్ని సందర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత తాసిల్దార్, రికార్డులో చేసిన మార్పులను వెంటనే ' అభియన్స్" లో పెట్టాలని అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ నర్సీపట్నం వారికి ఉద్దేశించిన వినతి పత్రంను తాసిల్దార్ కార్యాలయంలో కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్ధన్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం జిల్లా కన్వీనర్ మోసూరి రాజు, గదబపాలెం ఆదివాసి ప్రతినిధులు గోరా సూరిబాబు, కవల చెంచయ్య, దుంప ప్రసాద్, పెద్ద సంఖ్యలో ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు

ప్రారంభమైన పది పరీక్షలు..

- అన్ని కేంద్రాలను పర్యవేక్షించిన మండల విద్యాశాఖ అధికారి.- పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ దుర్గాప్రసాద్.- జమ్ము జంక్షన్ వద్ద స్తంభించిన ట్రాఫిక్.

నరసన్నపేట మార్చి 17 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలో ప్రారంభమైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఉదయం ఎనిమిదిన్నర గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పట్టణంలో మూడు చోట్ల ఐదు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల ఏర్పాట్లను, పరీక్షా కేంద్రాలలోని సదుపాయాలను, పర్యవేక్షించిన నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు. అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టారు. నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష విడిచిపెట్టిన సమయంలో స్థానిక సెయింట్ క్లారిటీ పాఠశాల వద్ద కాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు, బస్సులు, పెద్దపెద్ద ట్రిప్పర్లు ఆ సమయంలో ఒకేసారి రోడ్డుపైకి రావడంతో తామరపల్లి జంక్షన్ నుండి, జమ్మూ ఫ్లైఓవర్ వరకు ట్రాఫిక్ స్తంభించింది. మండుతున్న ఎండ ఓవైపు కాదని ట్రాఫిక్ తో ప్రయాణికులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు గురయ్యారు.

నాటు సారా రహిత సమాజం

-కలెక్టర్ చేతుల మీదుగా ప్రచార రథం ప్రారంభం

శ్రీకాకుళం, మార్చి 17 మేజర్ న్యూస్ :

నాటు సారా రహిత సమాజం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ "నాటు సారా రహిత సమాజం" అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే, ఈ లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఒక ప్రచార రథాన్ని కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, నాటు సారా తయారీ, రవాణా, విక్రయాలను అరికట్టడానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నాటు సారా సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14405 ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి నాటు సారా తయారీ, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి రామచంద్రారావు, జిల్లా ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్ తిరుపతి నాయుడు పలువురు ఎక్సైజ్ సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.ప్రచార రథం వివరాలు:ఈ ప్రచార రథం జిల్లాలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ, నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. అలాగే, నాటు సారా సమాచారం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 14405 గురించి కూడా ప్రచారం చేస్తుంది.ఈ కార్యక్రమం ద్వారా నాటు సారా రహిత సమాజం దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాలతో ఆర్వో సమావేశం..

నరసన్నపేట మార్చి 17 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.లావణ్య అధ్యక్షతన సోమవారం రాజకీయ పక్షాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు, చేర్పులు మార్పులు, వలస కార్మికుల ఓట్లు తొలగింపు, రెండు చోట్ల ఉన్న ఓట్ల వివరాలు, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేరువేరు పోలింగ్ స్టేషన్లో ఉండడం, పోలింగ్ పర్సంటేజ్ తగ్గడానికి గల కారణాలు మొదలగు విషయాలపై రాజకీయ పార్టీల నాయకులు వారి అభిప్రాయాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నరసన్నపేట నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన , రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్, రోసంకి కృష్ణం నాయుడు, మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ , పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు ,పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టి బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , ఉప సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణబాబు , వార్డ్ సభ్యులు గోలివి రామారావు ,పార్లమెంట్ పార్టీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష గారు,మరియు, ఎన్నికలఅధికారులు కూటమి నాయకులు, పాల్గొన్నారు.

పుస్తెలతాడు అపహరించిన నిందితుడు అరెస్ట్.

-అన్లైన్ బెట్టింగులకు అలవాటు పడి చైన్ స్నాచర్ గా మారి.-చోరీ ను చేదించిన కాశీబుగ్గ పోలీసులు.

పలాస,మార్చి 17,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కోసం వద్ద గత బుధవారం ఓ మహిళ మెడలో పుస్తెలతాడును అపహరించిన ముద్దాయిని కాశీబుగ్గ పోలీసులు అరెస్టు చేశారు.కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి వెంకట అప్పారావు నేరానికి సంబంధించిన విషయాలను వెల్లడించారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పురుషోత్తపురం కు చెందిన బంగారు బండి ప్రతాప్ ఐటిఐ విద్యార్థి అని ఆన్లైన్లో బెట్టింగులు కు అలవాటు పడి రూ.1.10 లక్షల వరకూ కోల్పోవడంతో దాన్ని రాబట్టుకోవడానికి చైన్ స్నాచర్ గా మారాడని ఆయన్ను అరెస్టు చేసి దొంగిలించిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు.బంగారుబండి ప్రదీప్ అనే 19 సంవత్సరాల యువకుడు విశాఖపట్నం ఐటిఐలో చేరి సగంలో చదువుకు స్వస్తి పలికాడు.ఇంటివద్దే ఖాళీగా ఉండడంతో సెల్ఫోన్ కు అలవాటు పడ్డాడు.ఆన్లైన్ గేమ్స్,బెట్టింగులు కడుతు కాలక్షేపం చేస్తుండేవాడు.ఈ క్రమంలో బెట్టింగుల్లో రూ.1.10 లక్షల వరకూ కోల్పోవడంతో ఇంటిలో తెలియకుండా ఆ నగదు తిరిగి ఇచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేసాడు.ఎక్కడా డబ్బులు సమకూరకపోవడంతో దొంగతనం చేసి ఆ డబ్బులు సేకరించాలని పథకం రచించాడు.ఈ క్రమం లో ఈ నెల 12వ తేదీన కిడ్నీ ఆసుపత్రి రోడ్డులో కోసంగిపురం గ్రామానికి చెందిన దుంపల యశోధ అనే వృద్ధురాలు తన భర్త అప్పన్న కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆసుపత్రి నుంచి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా ప్రదీప్ ఆమెను తన వాహనంలో స్వగ్రామం చేరుస్తానని మాయమాటలు చెప్పాడు.అనంతరం జన సంచారం లేని ప్రదేశానికి తీసుకువెళ్లి ఆమె మెడలో బంగారు పుస్తెలు తాడు చోరీ చేసి ఉడాయించాడు.దొంగిలించిన బంగారాన్ని పలాస రైల్వేకాలనీలో నివాసం ఉంటున్న రుసువా కిరణ్ కుమార్ కు ఇవ్వగా దాన్ని కాశీబుగ్గ రెల్లివీధికి చెందిన పవర్ రంజిత్ కు అమ్మకానికి ఇచ్చారు. రూ.1.77 వేలకు పుస్తెలు తాడు ను అమ్మారు. ఇందులో కిరణ్ కుమార్ కు తన వాటాగా రూ.27 వేలు ఇవ్వగా మిగిలిన రూ.1.50వేలు నగదు ప్రదీప్ తీసుకున్నాడు.వాటాలు సక్రమంగా పంచుకొని ఎవరిదారిన వారు వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ప్రదీప్ ఆయన వాటాకు వచ్చిన నగదు కూడా ఆన్లైన్ బెట్టింగులు కట్టి పోగొట్టు కోవడంతో తన బాబాయ్ వరుస అయిన కిరణ్ కుమార్ వద్దకు రూ.10వేలు కావాలని ఆదివారం పలాస చేరుకున్నాడు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇచ్ఛాపురం, శ్రీకాకుళం వైపు వెతుకుతున్న క్రమంలో బంగారుబండి ప్రదీప్ తారాసపడ్డాడు.అనుమానంతో ఆయన్ను పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో చైన్ స్నాచింగ్ విషయాన్ని వెల్లడించాడు.ముద్దాయిను అరెస్టు చేసి సోమవారం పలాస కోర్టులో హాజరుపరుస్తున్నామని డీఎస్పీ తెలిపారు.కేసును చాక చక్యంగా చేదించిన పోలీసు సిబ్బందికి డిఎస్పీ వెంకట అప్పారావు అభినందనలు తెలిపారు.